వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 09, ఆగష్టు 2024 | 16 పేజీలు




## స్వచ్ఛదనం, పచ్చదనం పకడ్బందీగా నిర్వహించాలి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ 16లో..

# మూల వాసులపై.. ముప్పేట దాడి



2 లో..

ఆదివాసీ సంప్రదాయాలకు నిలువెల్లా సమాధి

అభివృద్ధి పేరుతో అడవి బిడ్డలకు ఉరి

టైగర్ జోన్ల నెపంతో తరిమేసే కుట్రలు

పాలకులను వెక్కిరిస్తున్న రక్తహీనత మరణాలు

కాగితాలకే పరిమితమవుతున్న పౌష్టికాహార పథకాలు

ప్రభుత్వాల నిర్లక్ష్యం సాక్షిగా వాడిపోతున్న అడవి మల్లెలు

నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

ములుగు క్రైం, ప్రభాతవార్త: మనందరికీ మూలవాసులు ఉన్న ఆదివాసీలు కనిపించని కుట్రల నడుమ క్రమేణా కనుమరుగై పోతున్నారు. వన్నె తరగని వనంలో విత్తానాలను వెదజల్లి అన్నం తినడం నేర్పిన ఆదివాసీలు ఇప్పుడు అనాధలుగా మిగిలిపోతున్నారు. సమిష్టి జీవన విధానానికి సజీవ సాక్ష్యంగా నిలిచిన ఈ అడవి బిడ్డలు నడమంత్రపు నాగరికులకు ఇప్పుడు పరాయి వారైపోయారు. సహజ సంపదలను కొల్లగొట్టే కొందరు వీరిని తరిమికొడుతున్నారు. పొమ్మనలేక పొగబెట్టినట్లు అభివృద్ధి పేరుతో ఆదివాసీలను అడవికి దూరం చేస్తున్నారు. పౌష్టికాహారం లేక రక్తహీనతతో పిల్లలు పిట్టల్లా రాలిపోతుండటం.. ఏకోపాధ్యాయ బడులకే ఆదివాసీ పల్లెలను పరిమితం చేయడం. టైగర్‌జోన్ల పేర గూడేలను ఖాళీ చేపిస్తుండటం వెరసి ఆదివాసీలపై ముప్పేట జరుగుతున్న కుట్రలకు నిలువెత్తు నిదర్శనమవుతున్నాయి. ఇప్పపూల పరిమళాలుగా మన చుట్టూ అల్లుకుపోయిన ఈ మూలవాసులకు ముప్పును తెస్తున్నాయి.



## ఓరుగల్లులో రెచ్చిపోతున్న మెడికల్ మాఫియా

కార్పొరేట్ ఆసుపత్రుల్లో కాలం చెల్లిన, నకిలీ మందుల విక్రయాలు

పేద రోగులను నిలువు దోపిడి చేస్తున్నా పట్టించుకోని వైనం

డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నట్లా...? లేనట్లా..?

మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారా..?

హన్మకొండ రోహిణి ఆసుపత్రిలో అసలేం జరిగింది..?




2 లో..

హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త: పేద రోగులకు పెద్ద ఆసుపత్రుల ద్వారా కార్పొరేట్ వైద్య సదుపాయాలు అందిస్తున్నామని పాలకులు చెప్పడం శరామామూలైంది. పాలకులు మారినా నిరుపేదల రోగుల నిలువు దోపిడి మరలేదు దేశాన్ని, రాష్ట్రాన్ని మెడికల్ మాఫియా ఏలుతుందా అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. హైదరాబాద్ రాజదాని తర్వాత రెండో స్థానంలో ఉన్న ఓరుగల్లు నగరంలో హన్మకొండ అడ్డాగా ప్రైవేటు ఆసుపత్రుల దోపిడి పేద ప్రజలను వెంటాడుతూనే ఉంది.

## నాడు వనంలో... నేడు జనంలో...

### అడవి నుంచి అసెంబ్లీ దాకా...

ములుగుజిల్లా, ప్రభాతవార్త: ఆదివాసీలపై జరుగుతున్న దౌర్జన్యాలకు రగిలిపోయి గుండెను పిండే బాధతో భుజానికి బంధుకేసుకొని రక్తపుటేరులు పారిన పోరుబాటలో నాడు ఆదివాసీల మనుగడకు అడవి బాట పట్టి... పొత్తిళ్లలో బిడ్డను కంటి చూపుతోనే ముద్దాడి... పసిబిడ్డను గూడేపొల్లకు అప్పగించి గుండెను బండ చేసుకొని అడవి బాట పట్టిన ఈ అడవి బిడ్డ... సైద్దాంతిక విభేదాలతో భర్త తనలో సగమైన ఈ సీతమ్మ చేయివదిలినా... పోరుబాటలో తోడబుట్టిన అన్నను కోల్పోయినా చెక్కు చెదరని ఆమె మనోనిబ్బరపు చరిత్ర... చరిత్ర పుటలలో అక్షర రూపం దాల్చలేకపోయింది.




16లో..



# మూలవాసులపై ముప్పేట దాడి

మొదటి పేజీ తరువాయి

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదివాసీలు దేశ జనాభాలో 10 శాతం ఉన్న ఆదిమ తెగలుభారత దేశంలో అత్యంత వెనకబాటుగా ఉన్న వర్గం అత్యంత విలువైన సహజ వనులున్న ప్రాంతాల్లో నివసిస్తూ ఉన్నప్పటికీ పేదరికమే నేటికి వారి చిరునామాగా ఉంది. జీవన శైలి, సంస్కృతీ, హక్కులకు భంగం వాటిల్లకుండా విద్యా, వైద్యం, రవాణా, ఇతరమౌలిక వసతులను కల్పించాలన్న ఆదివాసుల ఆకాంక్షలు అరణ్యరోదనగానే మిగిలిపోతున్నాయి. ఆగస్టు 9 అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిపుత్రుల జీవన స్థితి గతులు గురించి వార్త కథనం. ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాలను దృష్ట్యా ఐక్య రాజ్యసమితి 170 దేశాల ప్రతినిధులతో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి అనేక ఆందోళన కరమైన విషయాలను వ్యక్తపరిచింది. సృష్టికి మూల యిన ఆదివాసీల అస్తిత్వం ప్రమాదంలో పడిందని ఇప్పటికే కొన్ని తెగలు అంతరించి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేసి 1982 ఆగస్టు 09న తీర్మానం చేశారు. 1994, 2004, 2014 కాలాన్ని ఆదివాసీ దశాబ్ద కాలంగా పేర్కొన్నారు.

అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దేశ మూల వాసులుగా చెప్పబడే ఆదిమ తెగల అభివృద్ధికి ఎటువంటి విధానాలు అవలంభిస్తున్నాయి అనేది తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. నిజానికి దేశం అధికార మార్పిడి జరిగిన తొలి నాళ్ళలో ఆదివాసీ ప్రాంతాల పాలనా, అభివృద్ధి కోసం రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఐదు, ఆరు షెడ్యూల్‌ను పొందు పరిచారు. అమాయకులు అయిన ఆదివాసీలను ఇతరుల దోపిడీ, దౌర్జన్యాల భారీన పడకుండా కాపాడి ఆర్థికంగా, సామాజికంగా, విద్యారంగా, రాజకీయంగా వారి సాధికారతకు బాటలు వేయడం సర్కార్ బాధ్యత అని సదరు షెడ్యూల్ చెప్తోంది.

### ఈ దేశ మూలవాసులు ఎవరు..?

ప్రఖ్యాత ఉర్దూ కవి పిరాక్ ఘోరఖ్పురి ఇలా అన్నాడు. సింధూ నది దేశంలోకి లోకం నలుమూలల నుండి వలస వచ్చారు. అని, ఇది పదివేల ఏళ్ల క్రితం జరిగిందని అన్నారు. అసలైన మూలవాసులు ఆదివాసీలు అని అన్నారు. అప్పటి వరకు ద్రావిడు లే ఈ దేశమూల వాసులు అనే అభిప్రాయం ఉండేది. కానీ ఎన్నో పరిశోధనల తర్వాత ద్రావిడ పూర్వ ఆదివాసీలే ఈ దేశ మూల వాసులు అని అందరు అంగీకరిస్తూ ఉన్నారు. ఇదే విషయం కేంబ్రిడ్జి హిస్టరీ ఆఫ్ ఇండియా వాల్యూమ్ – 1 పొందు పరిచారు. ఆధునిక పరిశోధనల ఆధారంగా చూస్తే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిల్ తెగకు చెందిన నందా భాయి వర్సెస్ గిరిజనేతరుడికి మధ్య జరిగిన కేసులో నిజమైన భారత దేశ మూల వాసులు ఆదివాసీలను పేర్కొన్నారు.

### అన్యాక్రాంతం అవుతున్న ఆదివాసీల భూములు :

ఎన్నో శతాబ్దాలుగా జల్ జంగిల్ జమీన్ నినాదంతో భూమి పైన, నీటిపైన, అడవిపైన హక్కులు ఆదివాసీలు కోరుతున్నారు. ఈ క్రమంలో బ్రిటీష్ ఇండియా ప్రభుత్వం 1917లో ఎన్‌టిర్ చట్టాన్నితీసుకొచ్చి ఏజెన్సీ ప్రాంతాలుగా ప్రకటించడం జరిగింది కానీ, అమలు చేయడంలో విఫలం అయ్యారు. స్వతంత్ర్య భారతదేశంలో 1959లో ఏజెన్సీ భూ బదలాయింపు నిరోధక చట్టం తెచ్చి దాని అమలు చేయకపోవడంతో శ్రీకాకుళంలో ఆదివాసీలు అలుపెరగని పోరాటం చేసి ఆరువేల మంది ఆదివాసీలు చనిపోయారు. దీనితో ఇందిరమ్మ కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి సవరణలతో కూడిన 1/70 చట్టాన్ని తీసుకు వచ్చి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చారు. ఆదివాసీల పోరాటాల ఫలితంగా చట్టాలు చేసిన పాలకులు వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీనితో గిరిజనుల భూములన్నీ వలన గిరిజనేతరుల వశం అవుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 7 లక్షల యాభైవేల ఎకరాల గిరిజనుల భూములు గిరిజనేతరుల సొంతం అయినట్టు గిర్గ్లాని కమిషన్ నివేదిక తెలిపింది. కానీ దీన్ని అడ్డుకట్ట వేయడానికి పాలకులు ఎటువంటి ప్రయతనంన చేయలేదు. ఆదివాసీల భూ సమస్య ఈ దేశపు కుల సమస్య అంతటి ప్రాచీన సమస్య, పాలకులు చట్టాన్ని అమలు చేయుటకు చేసిన కృషి కంటే కూడా చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి జరిగిన ప్రయత్నమే అధికం. 1970 తర్వాత షెడ్యూల్డ్ ఏరియాలో ఎటువంటి భూ క్రయ విక్రయాలు జరుపకూడదు అని చెప్పున్నప్పటికీ నేటికీ అవి యదేచ్చగా కొనసాగుతూనే ఉన్నాయి. సర్వోన్నత న్యాయస్థానం గిరిజన ప్రాంత భూములు పరిరక్షణకు ప్రభుత్వాలు కఠినమైన చర్యలు చేపట్టాలని చెప్పిన ప్రభుత్వాలు పెడ చెవిన పెడుతున్నాయి. ఇదే కొనగాగితే ఆదివాసీల్లో తిరుగుబాటు తప్పదని ఆదివాసీ సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

### అభివృద్ధి పేరుతో ఆదివాసీల సమాధి..

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి ముసుగులో అడవి బిడ్డలను అంతం చేస్తున్నారు. దేశం అభివృద్ధి చెందాలి అంటే ఈ ఈదేశపు మూల వాసులను బలిపెట్టక తప్పదు అనే విధంగా వ్యవహరిస్తూ ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టు కట్టడానికి రెండు లక్షల మంది ఆదివాసీలను జల సమాధి చేశారు. శ్రీశైలం అడవుల్లో వున్న విలువైన యూరేనియం వెలికితీయడానికి అక్కడున్న అమాయకపు చెంచులను అడవుల నుండి వెళ్లగొట్టడానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్నారు. టైగర్ జోన్ల పేరుతో ఆదివాసీలను అడువులకు దూరం చేస్తున్నారు. ఇలాంటి సంఘటలు అనేకం ఆదివాసుల పైన నిత్యకృత్యం అవుతున్నాయి.

### నీరు కారుతున్న ఐటీడీఏల లక్ష్యం ...

గిరిజనుల సమగ్ర అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రత్యేకంగా ఐటీడీఏలను 1975 లో స్థాపించారు. కానీ నేడు వాటి లక్ష్యం నీరుగారుతోంది. ప్రభుత్వాలు సమగ్ర గిరిజనాభివృద్ధి స్వతంత్ర సంస్థలను ఉద్దేశపూర్వకంగానే నిర్వీర్యం చేస్తున్నారు. సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ విధానం రాజకీయ పార్టీల జోక్యంతో నిరుపయోగంగా మారింది. ఏర్పాడి నాలుగు దశాబ్దాలు అయిన ఆదివాసీల్లో ఎటువంటి మార్పు తీసుకు రాలేకపోయినాయి.

### గిరిపుత్రులకు దక్కని విద్యావైద్యం ...

దేశానికి స్వతంత్ర వచ్చి 77 ఏళ్ళు గడుస్తున్న నేటికి గిరిపుత్రులకు సరైన విద్యా వైద్యం అందడం లేదనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఇప్పటికి గిరిజన గ్రామాల్లో పాఠశాలలు లేవు. ఏకోపాధ్యాయ పాఠశాలలే అనేకం దర్శనం ఇస్తాయి. ఇలాంటి పరిస్థితిల్లో నాణ్యమైన ఆంగ్ల విద్య ఎప్పటికి అడవి బిడ్డలకు అందని ద్రాక్షానే మిగిలిపోతోంది. వైద్యం అందక అధిక మరణాలు సంభించేది ఆదివాసీ సమాజంలోనే ఎక్కువ కనబడుతోంది. ప్రతియేటా మలేరియా భారిన పడి వేలాది మంది ఆదివాసీలు అకాల మరణం చెందున్నారు. పోషకాహార లోపం కారణంగా రక్త హీనతతో మాతా శిశు మరణాల రేటు ఎక్కువగా వెయ్యికి 33 మంది చనిపోతున్నారు. వందలాది గ్రామాలు బాహ్య ప్రపంచానికి దూరంగా విష జ్వరాల భారిన పడి చనిపోతున్న పట్టించుకోవకపోడం సంక్షేమ ప్రభుత్వాల ఉద్దేశాన్నిదెబ్బతీస్తోంది. ఏ చట్టం అయిన పూర్తి స్థాయిలో అమలు కావాలి అంటే వాటికి సమాజ సామాజిక అంగీకారం కావాలని బిఆర్ అంబేద్కర్ చెప్పారు. ఏ హక్కునైనా వ్యతిరేకంచ దలుచుకుంటే దానిని నేరుగా వ్యతిరేఖించడం ఒక పద్ధతి అయితే దాని దుర్వినియోగం గురించి చర్చ పెట్టడం రెండవ పద్ధతి, మొదటిది నైతికంగా సాత్యం కానప్పుడు రెండవ మార్గాన్ని ఎంచుకుంటారు. ఇలాంటి కారణాల కారణంగానే ఈ దేశ మూల వాసులు చట్టాలు అమలుకు నోచుకోవడం లేదు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అయినా ఈ దేశ పాలకులు మూల వాసులు అయిన ఆదివాసీల సర్వతో ముఖాభివృద్ధికి సరైన విధానాలను రూపొందిస్తారని ప్రజాస్వామిక వాదులు ప్రగతి కాముకులు, మేధావులు ఆశిస్తున్నారు.


# ఒరుగల్లులో రెచ్చిపోతున్న మెడికల్ మాఫియా


హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:

పేద రోగులకు పెద్ద ఆసుపత్రుల ద్వారా కార్పొరేట్ వైద్య సదుపాయాలు అందిస్తున్నామని పాలకులు చెప్పడం శరామామూలైంది. పాలకులు మారిన నిరుపేద రోగుల నిలువు దోపిడి మరలేదు దేశాన్ని, రాష్ట్రాన్ని మెడికల్ మాఫియా ఏలుతుందా అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. హైదరాబాద్ రాజధాని తర్వాత రెండో స్థానంలో ఉన్న ఒరుగల్లు నగరంలో హన్మకొండ అడ్డాగా ప్రైవేటు ఆసుపత్రుల దోపిడి పేద ప్రజలను వెంటాడుతూనే ఉంది. నగరంలోని పుట్టగొడుగుల్లా కార్పొరేట్ ఆసుపత్రులు పుట్టుకొస్తుండటం ల్యాబ్‌లు కోకొల్లలుగా పుట్టుకొస్తుండటం ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందించే ప్రభుత్వ వైద్యులు హన్మకొండను అడ్డాగా చేసుకొని ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులను నిర్మించుకొని సొంతంగా ప్రాక్టీస్ చేస్తూ టెస్టుల పేరా ల్యాబులల్లో పేదల రక్తాన్ని జనగాల్ల పీక్కుతిన్నట్లు పేద రోగుల వద్ద నుండి లక్షల రూపాయలు కొల్లగొడుతున్నారు. కార్పొరేటు వైద్యం పేరుతో రోగుల నుండి ఎక్కువ మొత్తంలో బిల్లులు వసూలు చేస్తున్నప్పటికీ పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. ఈ వర్షాకాలం సీజన్‌లో ప్రారంభం నుండి నగరంలో ఏ ప్రైవేటు ఆసుపత్రి చూసినా రోగులతో కిటకిటలాడుతున్నాయి. వైరల్ ఫివర్‌తో ఆసుపత్రుల్లో చేరితే వారం రోజుల్లోనే లక్షల రూపాయలు బిల్లులు చేస్తూ ఆసుపత్రుల యాజమాన్యాలు దోపిడి చేస్తున్నాయి. ఇటీవలనే హన్మకొండ నగరంలోని కార్పొరేట్ స్థాయి గల రోహిణి ఆసుపత్రిలో కాలం చెల్లిన నకిలీ మందులు విక్రయిస్తున్నట్లుగా నగరంలో వార్తలు గుప్పుమన్నాయి. హన్మకొండ జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టగా తాజాగా ఫార్మసిలో కాలం చెల్లిన మందులు ఉన్నట్లు నిర్ధారణ అయినట్లు పైకి చెబుతున్నప్పటికీ రోహిణి యాజమాన్యంపైన కాని ఫార్మసిలో కాలం చెల్లిన మందులు అమ్మిన వారిపైన కానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల నగర ప్రజలు అధికారుల తీరు పట్ల విమర్శలు వెలిబుచ్చుతున్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్లు నామమాత్ర తనిఖీలు చేస్తూ ఆసుపత్రుల యాజమాన్యాల నుండి రక్తపరీక్షలు జరిగే ల్యాబ్‌ల యజమాన్యాల నుండి నెల నెల ముడుపులు తీసుకుంటూ మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారని నగర ప్రజలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. తాజాగా రోహిణి ఆసుపత్రిలో తనిఖీలు చేయడం నకిలీ మందులు, కాలం చెల్లిన మందులు దొరకడం నిజమైనప్పటికి బయటికి పొక్కకుండా ఈ విషయాన్ని రోహిణి ఆసుపత్రి యాజమాన్యం ఆటు మీడియాను ఇటు ఉన్నతాధికారులను మ్యానేజ్ చేశారనే వార్తలు బహిరంగంగానే వినపడుతున్నాయి.

### వైద్య దోపిడి ఆసుపత్రులకు రాజకీయ నాయకుల అండా...?

ఒరుగల్లు పరిధిలో నకిలీ మందుల విక్రయాలు యదేచ్చగా సాగుతున్నప్పటికి, ప్రైవేటు ఆసుపత్రులు రోగులను నిలువు దోపిడి చేస్తున్నప్పటికి ఆయా ఆసుపత్రుల యాజమాన్యాలకు రాజకీయ నాయకుల అండదండలు ఉండటం ఆసుపత్రుల దోపిడికి ఎదురు లేదన్నట్లుగా మెడికల్ మాఫియా రాజ్యమేలుతుందని ఒరుగల్లు నగర ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అండదండలతో నగరంలో కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు దోపిడికి తెగపడుతున్నాయని మామూలు వైరల్ జ్వరాలతో ఆసుపత్రులకు వెళితే లక్షల రూపాయలు కొల్లగొడుతున్నారని కొందరు రోగులు హన్మకొండ ప్రభాతవార్తకు తెలిపారు. హన్మకొండ నగరంలో మాక్స్ కేర్, అజారా, రోహిణి, జయ, విశ్వాస్, సంరక్ష, చక్రవర్తి, ఆపోలో ఇవే కాక తదితర ఆసుపత్రుల్లో సీజనల్ వ్యాదులతో రోగులు చేరితే అవసరం లేకున్నా రక్త పరీక్షలు చేస్తూ ల్యాబ్ యజమానులు లక్షలు దండుకుంటున్నారు. మెడికల్ ఫార్మసీలు సైతం కాలం చెల్లిన మందులతో పాటు నకిలీ మందులను విక్రయిస్తూ లక్షలు దండుకుంటున్నారు. ఇప్పటికైనా వైద్య ఉన్నతాధికారులు తనిఖీలు చేయాలని ఎమ్మెల్యేలు మంత్రులు సైతం వారి నియోజకవర్గాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యాన్ని అందించడంతో పాటు ప్రైవేటు ఆసుపత్రుల దోపిడిని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఇటీవలే రోహిణి ఆసుపత్రిలో పట్టుబడిన నకిలీ, కాలంచెల్లిన మందుల విక్రయాలపై అధికారులు అసలేం జరిగిందో నిజ నిర్ధారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.






# నాడు వనంలో... నేడు జనంలో...

మొదటి పేజీ తరువాయి

కాలక్రమంలో జనజీవన ప్రవంతిలో కలిసి అసెంబ్లీ బాట పట్టి మన్యంలో జనమంతా తన బలగంగా కష్టాల కడలిలో ఆదివాసీలకు నేనున్నానంటూ భరోసా ఇస్తున్న ఈ సీతమ్మ కథే నేటి ప్రపంచ ఆదివాసి దినోత్సవ ప్రత్యేక కథనం....

### ప్రజాసంక్షేమమే ఈ పీపుల్స్ లీడర్ లక్ష్యం

నాడు గన్నులతో అడవుల్లో సీతక్కగా ఉన్నా... నేడు గన్‌మెన్లతో ఎమ్మెల్యే అనసూయగా ఉన్నా... వనం వీడి జనంలోకి వచ్చినా తన చుట్టూ ఉన్న వారి క్షేమానికి అడుగు ముందుకు వేసింది ఈ పీపుల్స్ లీడర్ ప్రపంచం మొత్తం కరోనాతో విలవిలలాడుతుంటే సీతక్క పూర్తిగా ప్రజల మధ్యనే గడుపుతూ కొండకోనల్లో ఉన్న గిరిజన గూడేలకు నిత్యావసర వస్తువులకు ఇబ్బంది పడుతున్న ప్రతి గూడెం తలుపు తట్టారు. వందలాది మందికి చేయూతనిచ్చారు. కిలోమీటర్ల కొద్ది ప్రతి నిత్యం కాలినడకన కూడా వాగులు వంకలు దాటి నిత్యావసర వస్తువులు అందజేశారు. కరోనాపై అవగాహన కల్పించి నాడు ప్రజల్లో చైతన్యం కల్పించారు.

### – ప్రజాభిమానమే తన "బలగం"గా...

అడవి నుంచి అసెంబ్లీ దాకా అనేక కష్టాలను ఎదుర్కొొద్ది ప్రజాభిమానమే తన బలగంగా నేడు మంత్రిగా ఉన్న సీతక్కను ప్రజలు ఎక్కడ కనపడిన అక్కా అంటూ ఆప్యాయంగా ఆ లింగనం చేసుకుంటారు. తరాలు మారిన తలరాతలు మారని ఆదివాసీలు ప్రస్తుత పరిస్థితుల్లో మంత్రి సీతక్కపైనే అనేక ఆశలు పెట్టుకున్నారు. ఏటూరునాగారం పరిధిలో ఐటిడిఏ ఏర్పడి అర్ధ శతాబ్దానికి అడుగు దూరంలో ఉన్న నేటికి వలు పల్లెల్లో సరైన సౌకర్యాలు లేక కొట్టు మిట్టాడుతున్న గిరిజనం తమ కష్టాలు ఇక్కడ తీర్చే సమ్మక్క సారలమ్మ దేవతల ప్రతి రూపమే మా సీతక్క అనే ధైర్యంతో ఉన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

గార్ల, ఆగష్టు8 ప్రభాతవార్త:

గ్రామపంచాయితీలలో కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన సమ్మెపిలుపు లో భాగంగా గురువారం మండలంలోని గ్రామపంచాయితీల కార్మికులు సిఐటియు కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి ఎంపిడిఒ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు కారోబార్ బిల్‌కలెక్టర్‌లను సహయ కార్యదర్శులుగా నియమి ంచి 26వేల రూపాయల వేతనం బ్యాంకుల ద్వారా ఇవ్వాలని, అర్హులైన వారిని పర్మినెంట్ చేయాలని, పిఎఫ్, భీమాసౌకర్యం కల్పించాలని, మల్టిపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపిడిఒ మంగమ్మకు వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు పిడమర్తిదాసు, కార్యదర్శి దస్తగిరి, అశోక్, వీరస్వామి, సరేష్, సతీష్, ప్రభాకర్, బంగారయ్య, రమేష్, అశోక్, కిషన్, జితేందర్, రాజు, తదితరులున్నారు.

# మాజీఎంపిపి జ్ఞాపకార్థంగా విజయవంతమైన ఉచితవైద్యశిబిరం

గార్ల, ఆగష్టు8 ప్రభాతవార్త:

మండల పరిధి పెద్దకిష్టాపురం గ్రామంలో మాజీఎంపిపి కృష్ణతారాబాయి జ్ఞాపకార్థంగా ప్రజాసేవకులు గంగావత్ రాంసింగ్ నాయక్ సహకారంతో నిర్వహించిన ఉచితవైద్య శిబిరంను గ్రామస్తులు సద్వినియోగం చేసుకొని విజయవంతం చేశారు. ఈవైద్యశిబిరంలో ప్రభుత్వవైద్యాధికారి రాజ్‌కుమార్ జాదవ్, వైద్యసిబ్బందితో రోగులను పరిక్షించి విషజ్వరాలతో బాధపడుతున్న రోగులకు వైద్యపరీక్షలు, రక్తనమూనాలు సేకరించి పరీక్షించారు. 250మందికిపైగా గ్రామస్తులు పాల్గొనగా సామాజికవాది గంగావత్ రాంసింగ్ 50వేల రూపాయలు ఖర్చుచేసి రోగులకు కావల్సిన ఇంజక్షన్లు, మందులు తెప్పించి ఉచితంగా అందించారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నవీన్‌కుమార్, ఎంఎల్‌హెచ్‌పి అనిల, దాసరిమధు, హరిప్రసాద్, రాజ్‌కుమార్, చిట్టిబాబు, సిహెచ్‌ఓ సక్కుబాయి, సూపర్‌వైజర్లు ఇస్మాయిల్‌బేగ్, విజయలక్ష్మీ, సుమతి, నవ్య, అనిలా, ఏఎన్ఎంలు కామేశ్వరీ, నాయకులు కొమ్మరాజు జగదీష్, ఆశావర్కర్లు, వైద్యసిబ్బంది, తదితరులున్నారు.

# ఆరోగ్య కేంద్రాల్లో స్వచ్ఛదనం

*గూడూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త*

మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సి ప్రాంగణంతో పాటు దీని పరిధిలోని అన్ని సబ్‌సెంటర్స్ ప్రాంగణాల్లో గురువారం స్వచ్ఛదనం కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు ఆయా ప్రాంగణాల్లో ఉన్న పిచ్చి చెట్లను, చెత్తచెదారాన్ని వైద్యాధికారులు, సిబ్బంది తమ శ్రమదానంతో తొలిగించారు. ప్రాంగణాలను శుభ్రం చేసారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి యమున మాట్లాడుతూ గురువారం నిర్వహించిన కార్యక్రమాల గురించి వివరించారు. పచ్చదనం-స్వచ్ఛదనం పేరుతో కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా గురువారం పిహెచ్‌సి ప్రాంగణంలో వైద్య శిబిరం నిర్వహించి 42 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని, అదే విధంగా లైన్‌తండా శివారు వంపుతండాలో, చంద్రుగూడెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కూడా హెల్త్ క్యాంపులు నిర్వహించి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణి చేసినట్లు తెలిపారు. పిహెచ్‌సి పరిధిలోని అన్ని గ్రామాల్లో ఇప్పటి వరకు ర్యాపిడ్ ఫీవర్ సర్వేను రెండు విడతలు పూర్తి చేసి మూడవ



విడత సర్వేను కూడా ప్రారంభించినట్లు తెలిపారు. వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండడానికి ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్‌బిఎస్‌కె వైద్యాధికారి పుష్పలత, హెచ్‌ఇఓ లోక్యా, గణేష్, సర్దార్‌బాబు, నరేందర్‌రెడ్డి, లాలు, కృష్ణ, ఎఎన్‌ఎంలు సమ్మక్క, గౌసియా, రజిత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# విధులు బహిష్కరించిన పంచాయతి కార్మికులు

*గూడూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త*



మండలంలోని వివిధ గ్రామపంచాయతీలకు చెందిన కార్మికులు గురువారం విధులు బహిష్కరించి గూడూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద బైఠాయించారు. పంచాయతి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఇచ్చిన ఒకరోజు సమ్మె పిలుపులో భాగంగా గూడూరు మండలంలో కూడా పంచాయతి కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈమేరకు వివిధ పంచాయతిల నుండి తరలివచ్చిన కార్మికులు మండల పరిషత్ కార్యాలయం ప్రధాన గేటు వద్ద బైఠాయించి నినాదాలు చేసారు. పంచాయతి కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని, సర్వీసులను రెగ్యులర్ చేస్తూ కనీస వేతనాలు చెల్లించాలని, పిఆర్‌సి పరిధిలోకి జిపి సిబ్బందిని తేవాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలనే తదితర డిమాండ్లను అధికారుల ముందు ఉంచారు. ఆందోళనలో భాగంగా తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను అందజేసారు. కార్యక్రమంలో బి వెంకటయ్య, ఎండి మొయినొద్దీన్, సత్యనారాయణ, కుమారస్వామి, రామాచారి, కాసిం, ఎల్లమ్మలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

*గంగారం, ఆగస్టు 8, ప్రభాతవార్త*

గంగారం ఎస్‌ఐ రవికుమార్ ఆధ్వర్యంలో మండలంలోని తిరుమలగండి శివారు వెంకమ్మగుంపు గ్రామంలో గురువారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ గ్రామంలో ప్రజలు విష జ్వరాల బారిన పడి బాధపడుతున్నారని సమాచారం అందుకున్న ఎస్‌ఐ ఆ గ్రామానికి వెళ్లి అక్కడి పరిస్థితి గురించి సమీక్షించారు. పరిసరాల అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించి రోడ్ల వెంట, పశువుల కొట్టాలలో పేరుకుపోయిన బురదను, చెత్తా చెదారాన్ని డోజర్ సహాయంతో తొలిగించి అవసరం ఉన్న చోట మొరం పోయించి చదను చేయించారు. గ్రామపంచాయతి సిబ్బంది సహకారంతో గ్రామంలో ప్రతి ఇంటి చుట్టూ బ్లీచింగ్ పౌడర్ చల్లించి, వైద్య సిబ్బంది



సహకారంతో డెంగీ, మలేరియా పరీక్షలు నిర్వహించారు. అస్వస్తతతో ఉన్న వారికి మందులు పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ రవికుమార్ గ్రామస్తులతో మాట్లాడి సీజనల్ వ్యాధుల నివారణ పట్ల వారికి అవగాహన కలిగించే ప్రయత్నం చేసారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జ్వరం వచ్చిన వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలని, తదనుగుణంగా మందులు వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. గ్రామంలో ఎలాంటి ఇబ్బంది ఉన్నా తమ ధృష్టికి తేవాలని కోరారు.

## ఆదివాసీ దినోత్సవం చేయడం హర్షనీయం

*కొత్తగూడ ఆగస్టు 8 ప్రభాతవార్త*



నేడు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ను ఆధికారికంగా నిర్వహిణ చేస్తున్న ప్రభుత్వం కు ధన్యవాదములు ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి తెలిపారు.ఆదివాసీ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పాటు పడాలని,తెలంగాణ రాష్ట్రము లోని ఆదివాసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని,1/70,పేసా,ఎల్‌టీఆర్ కేసుల చట్టాలను అమలుకు దోహద పడుతూ ఇందుకోసం ఐటీడిఏ లకు పూర్తి అధికారాలను కొనసాగించే సింగిల్ లైన్ అడ్మిన్స్ట్రేషన్ ద్వారా ఆదివాసీ ప్రాంతంలోని 29 శాఖల కార్యాలయాలు నడుచుకునే విధంగా చొరువ చూపాలని అన్నారు.అన్ని సంక్షేమ పథకాలను ఐటీడీఏ ల ఆధీనంలోకి తీసుకొని అన్నీ రకాల ఉద్యోగ అవకాశాలు స్థానిక షెడ్యూల్ ఏరియా హక్కుల ద్వారా నియామకాలు చేయాలని అన్నారు.అటవి హక్కుల చట్టం ప్రకారం అటవి భూముల పై హక్కులు ఆదివాసులకే దక్కేలా చర్యలు తీసుకుంటూ జల్ జంగిల్ జమీన్ లు ఆదివాసీలనే అన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పరిగనించాలని అన్నారు.ఉమ్మడి రాష్ట్రము లో ఆదివాసీల కు ఉండబడిన 4.2 శాతం రిజర్వేషన్ ను అమలు చేస్తూ అక్రమంగా ఎస్టీ లలో కల్పబడిన లంబాడీలకు2.6శాతం రిజర్వేషన్ ను అమలు చూయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## మొక్కల ను నాటుదాం అడవులను కాపాడుకుందాం

*కొత్తగూడ ఆగస్టు 8 ప్రభాతవార్త*

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నాగో రోజు న మండల కేంద్రంలోని గిరిజన బాలుర మాడల్ స్పోర్ట్స్ పాఠశాలలో విద్యార్థులతో మొక్కలు నాటించి అనంతరం వ్యాసరచన వ్యక్తిత్వ పోటీలను మండల అటవి శాఖ అధికారి వజహత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.పోటీలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అడవులు పెచడంతో వాతావరణ కాలుశ్యాని తగ్గిస్థాయి అన్నారు.జీవవైవిద్య యొక్క ప్రాముఖ్యత గూర్చి విద్యార్థులకు తెలిపారు.భూమి మీద నివసిస్తున్న జంతుజలా వ్యవస్థ పై పవర్ పాయింట్ ప్రోజెక్టర్ ద్వారా వివరించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ పద్మరావు,బీట ఆఫీసర్లు లవాన్‌కుమా ర్,వీర్‌సింగ్, లక్ష్మణ్,రజిని,పాఠశాల ఉపాధ్యాయులు సారయ్య తదితరులు పాల్గొన్నారు.






## స్పోర్ట్స్ అధికారిగా నియామకం పట్ల హర్షం

*గంగారం, ఆగస్టు 8, ప్రభాతవార్త*



మండలంలోని మడగూడెం గిరిజన ఆశ్రమోన్నతపాఠశాలలో పిడిగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ కొమ్మాలును జిల్లా స్పోర్ట్స్ అధికారిగా నియమించడం పట్ల ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం ప్రకటించారు. ఈమేరకు కొమ్మాలుకు గురువారం జిల్లా గిరిజన సంక్షేమాధికారి కార్యాలయం నుండి నియామకపు ఉత్తర్వులు అందజేసారు. 2003లో పిడిగా భాధ్యతలు చేపట్టిన కొమ్మాలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులను క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో నిలిపారని తోటి ఉపాధ్యాయులు అభినందించారు. ఆయన కృషికి గుర్తింపుగానే అధికారులు ఆయనను స్పోర్ట్స్ అధికారిగా నియమించారని అన్నారు.

## కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడి వర్ధంతి

*కేసముద్రం, ఆగస్టు 8, ప్రభాతవార్త*



కాంగ్రెస్‌పార్టీ మాజీ మండల అధ్యక్షుడు దివంగత ఎలుగలబోయిన వెంకన్న నాల్గవ వర్ధంతిని ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈమేరకు విలేజి కేసముద్రంలో పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కత్తెరశాల శ్రీనివాస్, చిట్ల రవి, యనమల మహేందర్, మాసాడి శ్రీనివాస్, కీర్తి సురేందర్, బైరు వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతి కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

*కేసముద్రం, ఆగస్టు 8, ప్రభాతవార్త*

గ్రామపంచాయతిల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్ డిమాండ్ చేసారు. ఈమేరకు జిపి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండలశాఖ ఆధ్వర్యంలో మండలంలోని పంచాయతి కార్మికులు గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వరకు ఈ ర్యాలీ చేపట్టిన కార్మికులు కార్యాలయం వద్ద దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జల్లె జయరాజ్ మాట్లాడుతూ పంచాయతి కార్మికుల సమస్యలన్నింటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. కార్మికుల సర్వీసులు రెగ్యులర్ చేస్తూ కనీస వేతనాలు చెల్లించాలని, గతంలో యూనియన్ తరపున చేసిన అన్ని డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు జాటోతు మంగిలాల్, కనకలక్ష్మి, యాకమ్మ, జ్యోతి, సౌందర్య, కవిత, శ్రీను, సంజీవ, వెంకటేశ్వర్లు, నరసింగం, భాస్కర్, రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రతతోనే రోగాలు ధరిచేరవు

**-కాటారం పిహెచ్‌సీ**

**వైద్యాధికారిణి డాక్టర్ మంతెన మౌనిక**

**-దామెరకుంట, కాటారంలో**

**స్వచ్ఛదనం-పచ్చదనం**

*కాటారం, ఆగస్టు 8, ప్రభాతవార్త*



కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కాటారం గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం మరియు దామెరకుంట సబ్ సెంటర్లో డాక్టర్ మౌనిక ఆదేశాల మేరకు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఇంటింటికి తిరిగి జ్వర పరీక్షలు నిర్వహించారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అదేవిధంగా కాటారం గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కాటారం గ్రామంలో మజీద్‌వాడలో డాక్టర్ మౌనిక గ్రామంలో పర్యటిస్తూ ప్రజలందరికి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. సైడ్ కాలువలు, మురికి గుంటలలో దోమల మందు పిచికారి చేయించారు. ప్రజలకు స్వచ్ఛదనం- పచ్చదనం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక ఎంఎల్‌హెచ్‌పి సుమన్, ఆరోగ్య విస్తరణ అధికారి తిరుపతి రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ తేజావత్ సమ్మయ్య, కాటారం గ్రామపంచాయతీ సెక్రటరీ షఫీర్ ఖాన్, ఏఎన్ఎం విజయలక్ష్మి, శ్యామల, ఆశాలు సమ్మక్క, రుక్సానా, రజిత, శైలజ, వసంత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో గుత్తికోయలకు చేయూత

**-అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి**

**-మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్**

*మహాముత్తారం, ఆగస్టు 8, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు మరియు సిఆర్పిఎఫ్ 58బెటాలియన్ కమాండెంట్ ఎం. మోహన్ సహకారంతో డీఎస్పీ కాటారం రామ్మోహన్ రెడ్డి మరియు సిఆర్పిఎష్ డి.ఎస్.పి.ఏ. రామకృష్ణన్ పర్యవేక్షణలో గురువారం ఉదయం మహాముత్తారం మండలం మద్దిమడుగు గుత్తికోయ గుంపులో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఇందులో భాగంగా మద్దిమడుగు గుత్తి కోయలకు నిత్యవసరాలైన సింటెక్స్ ట్యాంకలను, సోలార్ లైట్లు, ఆడవారి కోసం కుట్టుమిషన్లను, సైకిళ్లను, యువత కోం వాలీబాల్, బాస్కెట్బల్, క్యారం వంటి ఆట వస్తువులను, గుంపులో ఉన్న మహిళలు మరియు పిల్లలకు బట్టలను అందజేశారు. ఈ ఒదర్బంగా మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ వారితో మాట్లాడుతూ...గుంపులో ఉన్న పిల్లలను పనులకు తీసుకుపోకుండా తల్లిదండ్రులు చదివిపించాలని, అసాంఘీక శక్తులకు గాని, అపరిశిత వ్యక్తులకు గాని ఆశ్రయం కల్పించద్దని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ మరియు సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సహచరుని కుటుంబానికి ఆర్థిక చేయూత

*కాటారం, ఆగస్టు 8, ప్రభాతవార్త*



ఎక్కడ ఉన్నా...ఎన్నిఏళ్లు గడిచిన ఆపద సమయలో మాత్రం తమ స్నేహాన్ని మరిచిపోకుండా మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచారు. కొందరు మిత్రులు సుమారు 36 ఏళ్ల క్రితం తమతో కలిసి ఏడో తరగతి చదువుకున్న మిత్రుడు అకాల మృతి చెందడంతో స్నేహితులంతా తరలివచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. కాటారం మండలంలోని గుమ్మాళ్లపల్లిలో పోటు సమ్మిరెడ్డి అనే వ్యక్తి ఇటీవల మృతి చెందాడు. సమ్మిరెడ్డి 1988-89 సంవత్సరంలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాంతికేతన్ ప్రాథమిక పాఠశాలలో ఏడవ తరగతి చదువుకున్నారు. ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న స్నేహితులు గురువారం గుమ్మాళ్లపల్లికి చేరుకొని కుటుంబ సభ్యులను పరమార్శించి ఓదార్చారు. సమ్మిరెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపి చిన్ననాటి జ్ఞాపకాలను స్మరించుకొని కంటతడి పెట్టుకున్నారు. కుటుంబ సభ్యులకు తమ వంతు ఆర్థిక సహాయంగా రూ. 18వేలు అందజేసి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహితుల్లో ఆర్థికంగా వెనకబడిన వారికి సహాయం చేయడంలో తాము ముందుంటున్నట్లు తెలపారు. 1988-89 బ్యాచ్ అధ్యక్షుడు బియ్యాల ఉపేందర్, సెక్రటరీ ఏదుల శ్రీనివాస్, ఆదిరెడ్డి, బీడీ రాజు, గాదే సత్యం, పానుగంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకు పునరంకితం అవుతాను

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-ఘనంగా మార్కెట్ చైర్మన్, పాలకవర్గం ప్రమాణ స్వీకారం**

*చిట్యాల, ఆగస్టు 8, ప్రభాతవార్త*



ప్రజా సమస్యలను భుజంపై మోస్తూ, వాటి పరిష్కార మార్గాలను అన్వేషిస్తానని, పాలకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి అధ్యక్షతన మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, అతిథులుగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, ట్రేడ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, అధికార ప్రతినిధి, గాజర్ల అశోక్, పిసిసి కార్యవర్గ సభ్యుడు మధు, రాష్ట్ర నాయకుడు రామ్ నర్సింహారెడ్డి, భూపాలపల్లి మార్కెట్ చైర్మన్ జి.కిష్టయ్య, ఎస్ఎస్ఆర్ అధినేత సంపత్ రావు, మాజీ బెడ్పిటిసి సభ్యులు పులి తిరుపతిరెడ్డి, ఓరం సమ్మయ్య, కాత్రేవులు సాయిలు తదితరులు హాజరు అయ్యారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ఫ్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని చెప్పారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వరంగల్ డిక్లరేషన్ ప్రకారం 31వేల కోట్లతో రూ. 2 లక్షల వరకు ఉన్న పంట రుణాలను మాఫీ చేసి రైతుల కళ్లల్లో ఆనందాన్ని నింపిందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని, అలాగే ఆరోగ్యశ్రీ పరిధిని, రూ. 10 లక్షలకు పెంచి ఆదుకుంటున్నట్లు చెప్పారు. మహిళలకు కేవలం రూ 5 వందలకే గ్యాస్ సిలిండర్లను ఇచ్చి సీఎం రేవంత్ రెడ్డి ఆడపడుచులకు అండగా నిలిచారని అన్నారు. అతి తక్కువ సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ఓర్చుకోలేని ప్రతిపక్ష పార్టీలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. నియోజకవర్గంలో 124 చెరువులు గండ్లు పడి వ్యవసాయం ప్రశ్నార్థకంగా మారిన పరిస్థితిని గమనించి, ప్రభుత్వం ద్వారా నిధులు తీసుకొచ్చి వాటి మరమ్మత్తులు చేపట్టినట్లు స్పష్టం చేశారు. దుబ్బపల్లిల గత ఏడాది కురిసిన అతిభారీ వర్షాలకు 57 మంది రైతుల మూగజీవాలు మృత్యువాత పడితే ఒక్కొక్క రైతు రూ. 15 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించినట్లు తెలిపారు. త్వరలో 98 కోట్ల నిధులతో రోడ్లకు మరమత్తులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. రూ. 160 కోట్లతో మెడికల్ కాలేజీ భవన నిర్మాణాన్ని పూర్తిచేసి, మెడికల్ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని చెప్పారు. గాంధీ నగర్‌లో రూ. 176 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కారిడార్‌న నిర్మించి, నిరుద్యోగులకు ఉపాది అవకాశాలు, కర్మాగారాలు ఏర్పాటు చేస్తామని, తెలిపారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గం రైతుల సమస్యలతో పాటు, మార్కెట్ అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. అనంతరం మార్కెట్ చైర్మన్‌తో పాటు, పాలకవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ హేమ, ఎంపీడీవో జయశ్రీ, మార్కెట్ కార్యదర్శి కనక శేఖర్, రాష్ట్ర జిల్లా మండల నాయకులు దెబ్బేట రమేష్, ముకిరాల మధు వంశీకృష్ణ, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాజ కొమురయ్య, కత్తి సంపత్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, బుర్ర శ్రీనివాస్, గుమ్మడి సత్యనారాయణ, ఎండి రాజ్ మహమ్మద్, తిరుపతి, వైస్ చైర్మన్ ఎండి రఫీ, మార్కెట్ డైరెక్టర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహముత్తారం

## యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలి

**-యూత్ కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షులు చీమల సందీప్**

*కాటారం, ఆగస్టు 8, ప్రభాతవార్త*



నేడు అనగ శుక్రవారం ఉదయం 9.30కి యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని నేడు కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉందని యూత్ కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షులు చీమల సందీప్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిని కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, కావున ఇట్టి కార్యాక్రమాన్ని యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా చీమల సందీప్ కోరారు.

## 58బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో కాటారంలో సివిక్ యాక్షన్ కార్యక్రమం

*కాటారం, ఆగస్టు 8, ప్రభాతవార్త*




జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న జి/58 బెటాలియన్ సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో కమాండెంట్ ఎం. మోహన్ ఆదేశాలతో స్థానిక అయ్యప్ప టెంపుల్ ఫంక్షన్ హాల్ ఆవరణలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాంను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంజయ్ కుమార్ మాట్లాడుతూ...దేశంలోని నలుమూలలలో సిఆర్పిఎఫ్ బలగాలు ప్రజలతో కలిసిమెలిసి ఉంటూ దేశ అంతర్గత భద్రత మరియు శాంతిని నెలకొల్పే విధంగా విధులను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఇక్కడ మాట్లాడే భాష తెలయకపోయినా కూడా స్థానిక ప్రజల ఆచార వ్యవహారాలను, సాంప్రదాయాలను సిఆర్పిఎఫ్ ఎప్పుడు గౌరవిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. సివిక్ యాక్షన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సైకిళ్లు, ఆట వస్తువులైన వాలీబాల్, బాస్కెట్‌బాల్స్, క్యారంబోర్డ్, మహిళలకు కుట్టుమిషన్, కాటారం ప్రైమరీ హాస్పిటల్, ఎర్రగుంటపల్లి, అంగన్వాడీ కేంద్రం, ప్రతాపగిరి గ్రామపంచాయతీకి వాటర్ ట్యాంకర్‌లను, గ్రామీణ ప్రాంతా యువతకి వాలీబీల్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సంజయ్ కుమార్, ఇన్స్పెక్టర్ వీర్పాల్‌సింగ్, సబన ఇన్స్పెక్టర్ మీనా, బాబు సింగ్, జవాన్లు హనుమంత్ రెడ్డి, మనోహర్, గణేష్‌తో పాటు ఇతర జవాన్లు, విద్యార్థిని విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సిఆర్పిఎఫ్ సేవలను పలువురు అభినందించారు.

## చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత

**-రూ. 30వేల ఆర్థిక సాయం**

*గణపురం, ఆగస్టు 8, ప్రభాతవార్త*



చిన్ననాటి నుండి తమతో చదువుకొని అనారోగ్యంతో అకాల మృతి చెందిన స్నేహితునికి 1989-90 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆర్థిక చేయూతనం దించారు. గణపురం మండల కేంద్రానికి చెందిన సంగెపు గోపి గతవారం అకాల మృతి చెందగా ఆయన కుటుంబ పరిస్థితిని తెలుసుకొని పూర్వ విద్యార్థులందరూ వాట్సఫ్ గ్రూప్ ద్వారా 1989-90 ఏ,బి,సి సెక్షన్‌లకు చెందిన పదవ తరగతి విద్యార్థులందరూ రూ. 30వేలు మృతిచెందిన గోపి కుమార్తె సంగెపు హేమకు పెద్దకర్మ రోజున గురువారం ఆ మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానాకి అండగా ఉంటామని పూర్వ విద్యార్థులు హామీ ఇచ్చారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త: ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదని, జ్వరం, జలుబు, దగ్గు వంటి లక్షణాలు అనిపించిన వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య పేర్కొన్నారు. గురువారం స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమం 4వ రోజు కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ధర్మసాగర్ మండలం కరుణాపురం, పెద్దపెండ్యాల ఉన్నత పాఠశాల, హన్మకొండ మండలం పోచమ్మకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను స్వచ్ఛతనం-



పచ్చదనం ప్రత్యేక అధికారి హరితతో కలిసి సందర్శించారు. పెద్ద పెండ్యాలలో నిర్వహించిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వాటి నుండి రక్షించేందుకు ప్రతిపౌరుడు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంటింటి ఫివర్ సర్వే నిర్వహించడం జరుగుతుందని ఆశా, అంగన్వాడీ, ఏఎన్ఎంలు ఫివర్ సర్వేలో ఉంటారని తమ ఇంటికి వచ్చిన వారికి వున్న లక్షణాలను తెలపాలని వెంటనే ర్యాపిండ్ టెస్ట్ చేసి వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డివోపిడి నాగపద్మజ, జడ్పిసీఈవో విద్యాలత, డిడబ్ల్యూవో ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## డీజీపీగా కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి

### -ఐదుగురు సీనియర్ ఐపీఎస్‌లకు పదోన్నతి

హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త: రాష్ట్రంలో పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులకు పదోన్నతులు లభించాయి. అదనపు డీజీలుగా ఉన్న ఐదుగురు అధికారులను డీజీపీలుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డితో పాటు అభిలాష బిస్త్, సౌమ్య మిశ్రా, షికా గోయల్‌ను డీజీపీలుగా ప్రమోట్ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమార్ జీవో విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా అభిలాష బిస్త్, జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా, సీఐడీ చీఫ్ షికా గోయల్ పనిచేస్తున్నారు. వారు అవే స్థానాల్లో కొనసాగుతారని ఆదేశాల్లో పేర్కొన్నారు.

## మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి

పర్వతగిరి,ఆగష్టు 8, ప్రభాతవార్త



తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) పర్వతగిరి మండల శాఖ అధ్యక్షులు నకరకంటి రామచందర్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎంపీడీవో కార్యాలయం ముందు పంచాయతీ ఉద్యోగ కార్మికుల ఒక్కరోజు సమ్మె సపాయి బంద్ పేరుతో నిర్వహించారు. సమావేశంలో యూనియన్ మండల శాఖ అధ్యక్షులు నకరకంటి రామచందర్ హాజరయ్యారు. అనంతరం ఎంపీడీవో శంకర్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలలో 52000 మంది కార్మికులు ఉదయం నుండి సాయంత్రం వరకు మల్టీ పర్పస్ వర్కర్ విధానం పేరుతో పనులు చేయడం జరుగుతుందన్నారు. ఈ విధానం వల్ల అనేక మంది కార్మికులు చనిపోవడం జరిగిందన్నారు. ఈ విధానం వలన పని గంటలు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని కార్మికులను బానిసలుగా పని చేయించుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వడ్డే కుమార్, మంద ప్రధాన కార్యదర్శి చీదుల రజిని బాబు, కార్యదర్శి ఒగ్గు మల్ల రాజసాగర్, గజ్జల మౌనిక, ప్రబాకర్, మహేందర్, కుమార్, యాకమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి చర్చి సమీపంలో సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి

### -స్థానికులు

ప్రభాతవార్త-సుబేదారి:




హనుమకొండ వడ్డేపల్లి చర్చి సమీపంలో గల సిగ్నల్ వ్యవస్థను వెంటనే ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ప్రాంతంలో సిగ్నల్ వ్యవస్థ లేనందువల్ల 100 ఫీట్ రోడ్డు,నేషనల్ హైవేకు అనుకోని ఉన్న ఫిల్టర్ బెడ్ ప్రాంతం కాజీపేట జంక్షన్ నుండి వచ్చే వాహనాలు ఎన్జీవోస్ కాలనీ వాహనాలు ఎక్కువగా నిలిచిపోవడం వల్ల ట్రాఫిక్‌కు భారీ అంతరాయాలు కలుగుతున్నాయి. ఉదయం మరియు సాయంత్రం స్కూల్‌కు వెళ్లే పిల్లలకు మరియు ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు వెల్లడించారు. తక్షణమే ఈ సిగ్నల్ వ్యవస్థపై ట్రాఫీక్ వ్యవస్థ మరియు మున్సిపాలిటీ సిబ్బంది చొరవ చూపి సమస్యకు తగినంత త్వరగా పరిష్కరిస్తారని స్థానికులు ఆశిస్తున్నారు.

## సాంప్రదాయక పంటలు కాకుండా లాభాలు చేకూర్చే పంటలు వేయాలి

### -మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



ఎల్కతుర్తి మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రైతులకు సంబంధించిన అంశాలపై వివిధ విభాగాల అధికారులతో కలిసి వారికి దిశా నిర్దేశం చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తుందని, ఇప్పటి వరకు లక్ష 50 వేల వరకు ఉన్న రైతులకు పూర్తయిందని, వచ్చే వారం రోజుల్లో 2 లక్షల వరకు ఉన్న వారికి రుణమాఫీ పూర్తవుతుందని తెలిపారు. పెండింగ్ పనుల కోసం 437 కోట్లు కేటాయించిందని గుర్తు చేశారు. ప్రాజెక్ట్ పూర్తయి పొలాల్లోకి నీళ్ళు వచ్చేలోపే రైతులు వ్యవసాయేతర రంగాల్లో ఒక స్థిరత్వం సాధించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. పొలాల్లో మందులు చల్లడానికి డ్రోన్ మిషన్ లాంటివి వస్తున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా మరింత సాంకేతికత జోడించాలి. దేవాదుల నుండి ఆగస్టు 15 తరువాత నీటి విడుదల ఉంటుందని, కాలువల మరమత్తులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు లోన్నల విషయంలో బ్యాంకు వారితో ఇబ్బందులు రాకుండా చూసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. వ్యవసాయం అనగానే వరి, మొక్కజొన్న, పత్తి పంటలు కాకుండా ఆయిల్ ఫాం సాగు, డ్రాగన్పంట, కూరగాయాలు, మామిడి, దానిమ్మ, నిమ్మ, బత్తాయి, జామ, కొబ్బరి, అరటి పంటల సాగు చేయవచ్చన్నారు. ఈ పండ్ల తోటల కోసం 40 శాతం సబ్సిడీ అండగా, బీసీలకు 90 శాతం ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సూచించారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా 500 గొర్రెలు, 25 పొట్టేల్ల ఒక యూనిట్‌గా రూ.కోటి వరకు ఉన్న దీనిలో 50 లక్షల వరకు సబ్సిడీ రాగా మిగిలిన దానికి బ్యాంకుల నుండి లోన్, కొంత మేర రైతు నుండి చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ విభాగంలో పందుల పెంపకం కూడా ముఖ్యమైనదని, 60 లక్షలు ఉన్న యూనిట్‌లో 30 లక్షల వరకు సబ్సిడీ ఉండగా మిగిలిన దానిలో బ్యాంక్ లోన్, రైతు కొంత మేర చెల్లించాల్సి ఉంటుంది. పశువుల పాక కోసం 100 శాతం సబ్సిడీ ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం అన్ని సొసైటీల కింద ఉన్న చెరువుల్లో 100 శాతం సబ్సిడీతో చేప పిల్లలు వేస్తుందని తెలిపారు. సొసైటీ సభ్యులకు 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉందన్నారు. చేపల చెరువుల కోసం రెండున్న ఎకరాల భూమి ఉంటే ప్రభుత్వం ఏడున్నర లక్షల వరకు సబ్సిడీ ఇస్తుందన్నారు.. ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల భూములు లేవలింగ్, బోర్లు ఎండిపోకుండా ఫాం పాండ్స్ నిర్మించుకోవచ్చన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే మలేరియా, డెంగ్యూ కేసులు రాకుండా నిల్వ నీరు లేకుండా చూడడంతో పాటు ఫీవర్ సర్వే లాంటివి చేస్తున్నామని వైద్యాధికారులు తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మైక్రో క్రెడిట్ బ్యాంక్ ద్వారా రూ.లక్ష నుండి రూ.3లక్షల వరకు లోన్స్ ఇస్తుందన్నారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా ఇప్పటికే పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించామన్నారు. స్కూల్‌లకి ఫ్రీ కరెంట్, డ్రింకింగ్ వాటర్, శానిటేషన్ కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాల పథకాల కోసం మల్లారంలో 24, మల్కనూరులో 18, ఎల్కతుర్తిలో 15 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు వెల్లడించారు.

## మొక్కలు నాటిన ఈస్ట్ జోన్ డిసిపి పి రవీందర్

శాయంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త



శాయంపేట పోలీస్ స్టేషన్‌లో వనమహోత్సవం కార్యక్రమానికి ఈస్ట్ జోన్ డీసీపీ పి.రవీందర్, పరకాల ఏసిపి కిషోర్ కుమార్లు పాల్గొని వంద మొక్కలు నాటినట్లు పరకాల రూరల్ సిఐ రంజిత్ రావు, ఎస్సై ప్రమోద్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛధనం పచ్చధనం కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

## టూరిజం డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త



టూరిజం మినిస్టర్ జూపల్లి కృష్ణారావుని గురువారం టూరిజం గౌరవాధ్యక్షులు చాడ వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ, టూరిజం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి, సాంబరెడ్డి, రమేష్, ఎగ్ బాల్, గోపి, పల్లె నరసింహ, కే శ్రీనివాస్, కే లక్ష్మినారాయణ,కే ఉప్పలయ్యలు కలిసి వినతిపత్రం అందజేశారు. గత 20 సంవత్సరాలుగా టూరిజం డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి,పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు పెంచాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారు.

## బస్టాండులో టూ వీలర్ స్టాండ్ ప్రారంభం

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి మండల కేంద్రంలో గత రెండు సంవత్సరాల నుండి బస్టాండ్ సమీపంలో ఉన్న టూవీలర్ స్టాండ్‌ను ప్రారంభించినట్లు ఆర్టీసీ అధికారులు తెలియజేశారు. మండల కేంద్రంలో వాహనాల స్టాండ్‌ను ఏర్పాటు చేయడం ఆనందదాయకమని వాహనదారులు తెలిపారు. స్టాండ్ యజమాని బిక్షపతి మాట్లాడుతూ.. 24 గంటల సౌకర్యం స్టాండు ఏర్పాటు చేసుకోవచ్చని వినియోగదారులు ఇట్టి విషయాన్ని చదివినయం చేసుకోవాలని సందర్భంగా అన్నారు.

# కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**ఏఐటియుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్**

*ములుగు, ఆగస్టు 8, ప్రభాతవార్త :*

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని , పంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనాలు చెల్లించాలని, పీఆర్సీ పరిధిలోకి గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకురావాలని, జీవో నెం. 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఆయన తెలిపారు. సీనియారిటీ ప్రకారం బిల్ కలెక్టర్లుగా, సహాయ కార్యదర్శులుగా, నియమించాలని, సీనియారిటీ అర్హత కలిగిన సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 51 ని సవరించాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని పాత కేటగిరీలు అన్నింటిని యదావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణిస్తే కార్మిక కుటుంబం సభ్యులలో ఒకిరికి ఉద్యోగ అవకాశం, సహజ మరణానికి రూపాయలు ఐదు లక్షలు ఇవ్వాలని, 2011 జనాభా ప్రకారం కాకుండా ప్రస్తుత జనాభా అవసర ప్రాతిపదకన ప్రస్తుతం పనిచేస్తున్న వారందరికీ వేతనాలు చెల్లించాలని కోరారు. ఈఎస్ఐ,



ప్రమాద బీమా, గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని, దహణ సంస్కారాలకు రూ. 10 వేలు కాకుండా రూ. 30 వేలు ఆర్థిక సహాయం అందించాలని వయసుపైబడిందనే సాకుతో కార్మికులను మార్చితే ఆ కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం రాజేందర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ. అంజద్ పాషా, రవి గౌడ్, గ్రామపంచాయతీ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిమె సదయ్య సిబ్బంది చిలువేరు రవి, సిహెచ్ మధు, తదితరులు పాల్గొన్నారు.

# బాలలు బడిలోనే ఉండాలి

**మల్లంపల్లి స్పెషలాఫీసర్ రామకృష్ణ**

**మనం బాగుండాలంటే సమాజం బాగుండాలి**

**ములుగు చైల్డ్ ప్రొటెక్షన్ కౌన్సిలర్ రజని**

**ములుగు జిల్లా కౌన్సిలర్ టేకుమట్ల సంధ్య**



**ములుగు, ఆగస్టు 7, ప్రభాతవార్త :** బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, వీధుల్లో కాదని మల్లంపల్లి స్పెషలాఫీసర్ రామకృష్ణ అన్నారు. బడి ఈడు పిల్లలను పనులకు తీసుకుపోవద్దని ములుగు మండలం మల్లంపల్లి గ్రామంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ కౌన్సిలర్ టేకుమట్ల సంధ్య, గ్రామ కార్యదర్శి పోలు రాజు అధ్యక్షతన బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషలాఫీసర్ రామకృష్ణ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను పనులకు వినియోగించుకోవద్దని, వారిని చదివించి మంచి భవిష్యత్తును అందించాలని తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ సంధ్య మాట్లాడుతూ మనం బాగుండాలంటే మన చుట్టూ ఉన్న సమాజం కూడా బాగుండాలని అందుకోసమని గ్రామాల్లో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ గ్రామ బాలల పరిరక్షణ కమిటీలను అభివృద్ధి చేయడం వలన పిల్లల సమస్యలు సులువుగా తెలుస్తామని వెంటనే వాటికి పరిష్కారం మార్గం చూపే విధంగా చూడొచ్చని తెలిపారు. ప్రస్తుతం ఇప్పుడున్న సమయంలో పిల్లలందరూ డ్రగ్స్ కు బానిసలు అవుతున్నారని, పాఠశాలకు వెళ్లే విద్యార్థులలో డ్రగ్స్ కు బానిసలు అయిన పిల్లలు ఉన్నారనిని అన్నారు. అందుకని తల్లిదండ్రులు పిల్లలను గ్రహించి ముందుగా జాగ్రత్తలు తెలియజేసి వారికి మంచి పౌరులుగా తీర్చిదిద్దే విధంగా తల్లిదండ్రులు ఆలోచించాలని, అదే విధంగా వాళ్లు చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని వారికి చదువు ముఖ్యమని తెలియజేయడం జరిగిందని తెలిపారు. చైల్డ్ లైన్ కౌన్సిలర్ ఎం. రజని మాట్లాడుతూ బడి బయట పిల్లలు ఉన్న విషయం తెలిపిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి ఫోన్ చేసి వివరాలు తెలియజేయండని అలా చేస్తే వారి వివరాలు రహస్యంగా ఉంచబడతాయని వివరించారు. నిస్సహా స్థితిలో ఉన్న పిల్లలు ఎవరైనా కనిపిస్తే వెంటనే 1098 నెంబరికి కాల్ చేసి సమాచారం ఇవ్వండని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పోలు రాజు, అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎం, గ్రామస్థులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనగామ సిఐ, ఎస్సైలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మసరగాని వినయ్ కుమార్**



**ములుగు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** జనగామ కోర్టులో ప్రాక్టీసు చేస్తున్న న్యాయవాద దంపతులు గద్దల అమృతరావు, కవితలు జనగామ పోలీస్ స్టేషన్లో కేస్ గురించి వెళ్లిన న్యాయవాదులపై దాడిచేసిన పోలీసులు సిఐ, ఎస్సై మరియు ఏఎస్సైలు దాడి చేసి చాలావర్బి దుర్భాషలాడి ఇబ్బందులకు గురిచేసిన పోలీసుల దౌర్జన్యాన్ని ఖండిస్తు ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మసరగాని వినయ్ కుమార్ ఆధ్వర్యంలో దాడిని ఖండిస్తూ న్యాయవాదులు అందరు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ ములుగు జిల్లా కోర్టు ముందు తరుమగా న్యాయవాదులపై దౌర్జన్యం చేస్తున్న పోలీసులపై సుమోటో కేసుగా స్వీకరించి దాడి చేసిన పోలీస్ లపై క్రిమినల్ కేస్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వినయ్ కుమార్, కార్యదర్శి కె. సునీల్, సీనియర్ న్యాయవాదులు వై. నర్సిరెడ్డి, ఎం. వెంకటేశ్వర్ రావు, బి. చంద్రయ్య, ఆర్. బిక్షపతి, కొండి రవీందర్, ఎస్. చిరంజీవి, బి. ప్రతాప్, ఎం. అశోక్, ఓ. రాజేందర్, ఎం. విజయ్ కుమార్, ఎండీ. మన్సూర్ అలీ, వి. సురేష్, రాజేందర్, లింగమూర్తి, ప్రణయ్, సంజీవ, మహిళ న్యాయవాదులు పి. అర్చన, బి. నవత, జి. రజిత, తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగాపూర్ పాఠశాలను తనిఖీ చేసిన స్పెషలాఫీసర్

**విద్యార్థుల అభివృద్ధికి పనిచేస్తున్న హెచ్.ఎం**

**విద్యార్థుల నమోదు శాతం పెంచుతున్న వైనం**

**ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి**

**నర్సింగాపూర్ గ్రామ స్పెషలాఫీసర్ భాగ్యలక్ష్మి**



**వెంకటాపూర్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నర్సింగాపూర్ గ్రామ స్పెషలాఫీసర్ భాగ్యలక్ష్మి అన్నారు. గ్రామంలోని ఎంపీపీఎస్ నర్సింగాపూర్ పాఠశాలను ఆమె బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల రిజిష్టర్లను తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు ఎండీ. సర్వర్ అహ్మద్ ను ఆమె అభినందించారు. విద్యార్థుల నమోదు శాతాన్ని పాఠశాలలో పెంచేందుకు చేస్తున్న కృషిని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా స్పెషలాఫీసర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని, ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా సీఎం బ్రేక్ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, స్కూల్ యూనిఫాం, పాఠ్యపుస్తకాలు అందిస్తున్నారని ఆమె వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించకుండా ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించి ఆర్థికంగా నష్టపోవద్దని ఆమె సూచించారు.

## ములుగు వార్త

# పీఆర్టీయు ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం

*ములుగు, ఆగస్టు 7, ప్రభాతవార్త :*



పీఆర్టీయు టీఎస్ వెంకటాపూర్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి అడిచర్ల రాజయ్య ఆధ్వర్యంలో ఇటీవల పదోన్నతులు పొందిన ముగ్గురు ఉపాధ్యాయులను బుధవారం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ సామల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్లు వెల్పుగొండ రవీందర్, సుంకరి సందీప్, శివరాం లను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ తమ సర్వీసులో ఎంతో మంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్ది ఇటీవల పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు టిఎస్ రాష్ట్ర నాయకులు పెండ్యాల సత్యేంద్రం, ఎస్టీయు మండల అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా నాయకులు వెల్పుల రమేష్, డీఆర్పీ అడిచర్ల రాజయ్య, శ్రీనివాస్, రమేష్, పూర్ణిమా, రజిత తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బాదం ప్రవీణ్ పరామర్శ

*ములుగు, ఆగస్టు 7, ప్రభాతవార్త :*



ములుగు మండలం సర్వాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పసుల నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దశదిన కర్మ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు బాదం ప్రవీణ్ హాజరై నర్సయ్య చిత్రపటానికి నివాలులర్పించారు. అనంతరం ఆయన మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కల నాగరాజు, సర్వాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను పరిశీలించిన మండల స్పెషలాఫీసర్

**సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తగా ఉండాలి**

**స్పెషలాఫీసర్ సిహెచ్. రవీందర్ రెడ్డి**

**వెంకటాపూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త :** పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమం మండల స్పెషలాఫీసర్ సిహెచ్. రవీందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని 23 గ్రామపంచాయతీలకు గాను 7వ తేదీన 10 గ్రాయ పంచాయతీలను, 8వ తేదీన 12 గ్రామ పంచాతీయలను పరి శీలించారు. గ్రామాలలోని వాటర్ ట్యాంక్‌లను వాటి చుట్టూ పరిసరాలు మరియు రోడ్లు డ్రైనేజీలను, క్లోరినేషన్ పనులు, బ్లీచింగ్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కమ్యూనిటీ సోక్ పిట్స్, వ్యక్తిగత మరుగుదొడ్లు మొదలగు వాటిని పరిశీలించి తగు ఆదేశాలు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మండల పరిధి అధికారులు, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పదంలో గొత్తికోయ మహిళ మృతి

గొత్తికోయగూడెంలో కొట్లాటలే మరణాలకు కారణం
అత్తపై అనుమానంతో మరొక మహిళపై మృతురాలు గొడవ
కోపోధ్రికురాలైన కమల మంగమ్మను చితకబాదెను
మరుసటి దినమే తన ఇంట్లో మృతిన మంగమ్మ
తక్కెళ్లగూడెంలో జరిగిన ఈ సంఘటన కలకలమైంది
మృతురాలు పెద్ద కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు

**మేడారం, ఆగస్టు 08, ప్రభాతవార్త:** గొత్తికోయ మహిళ అనుమానస్పదంగా మృతి చెందిన సంఘటన ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని నార్లాపూర్ సమీపంలోగల తక్కెళ్లగూడెం లో గొత్తికోయలు ప్రతి రోజు కూలీ పనులకు వెళ్తుంటారు. ఈ క్రమంలో గూడెంలోని గొత్తికోయల్లో కోరం మంగమ్మ కూలి పనులకు వెళ్లిన క్రమంలో సాయంత్రానికి భర్తతో తిరిగి వచ్చేంది. కూలీ పనులకు వెళ్తున్న క్రమంలో కొద్ది రోజుల క్రితం మంగమ్మ భర్తపై అనుమానం పెంచుకుంది. అదే గూడెంలో మరో మహిళ కమల పై అనుమానం పెరిగింది. ఉన్నట్లుంటి రెండు రోజుల క్రితం మంగమ్మ, భర్త గొడవ పడ్డారు. ఈ క్రమంలో మంగమ్మ కోపంతో పక్కనే ఉంటున్న కమల ఇంటికి వెల్లింది. తనభర్తతో సావాసం చేస్తున్నావని నిలదీసింది. దీంతో ఇద్దరి మధ్య గొడవ తారా స్థాయికి చేరింది. అక్రమ సంబంధం అంట కడుతున్నావని కోపంతో పక్కనే ఉన్న కర్రతో మంగమ్మను కమల చితకబాదింది. దెబ్బలకు తట్టుకోలే మంగమ్మ (35)ఇంటికి వెళ్లింది. మరుసటిరోజు ఉదయాన్నే మంగమ్మ నిద్రించి లెగలేదు. భర్త బయటకు వెళ్లగా కుమారులు ఇద్దరు తల్లిని లేపారు. పెద్ద కొడుకు మహేష్, చిన్న కొడుకు ఉమేష్‌లు తల్లిని కదపడంతో ఎంతకి కదల్లేదు. తల్లి మృతి చెందినట్లు తెలుసుకున్నారు. ఈ విషయం గూడెం అంతా తెలిసింది. పస్ర సీఐ రవీంధర్, తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి సిబ్బందితో తక్కెళ్లగూడెం గ్రామానికి చేరుకొని సందర్శించారు. చుట్టు పక్కల వారిని విషయం అ డిగి తెలుసుకున్నారు. మంగమ్మ మృతికి కారణాలు వెలుగులోకి వచ్చాయి.

**కమలను అదుపులోకి తీసుకున్న పోలీసులు :**

తక్కెళ్లగూడెంలోని కమల అనే మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇదే గూడేనికి చెందిన కోరం మంగమ్మను కట్టినట్లు ఆ దెబ్బలతో ఆమె మనస్తాపానికి గురై మృతి చెందినట్లు ఆ గూడెం వాసులు పోలీసులకు తెలిపారు. ఈ క్రమంలో కమలను అదుపులోకి తీసుకున్నారు. తన భర్తను తనకు కాకుండా చేస్తున్నారని మంగమ్మ కమలను దూషించింది. కోపంతో మంగమ్మను తీవ్రంగా కొట్టింది. మరుసటి రోజున మనస్థాపానికి గురైన మంగమ్మ మృతి చెందింది. ఆమె మృతికి కమల కారణమైనట్లు తెలియడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతురాలి పెద్ద కుమారుడు మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# లక్ష్మీదేవిపేటలో విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన

ఆరోగ్యంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
తల్లిదండ్రులకు విద్యార్థులు అవగాహన కల్పించాలి
స్వచ్ఛదనం, పచ్చదనం స్పెషలాఫీసర్, ఏపీఎం రవి
పల్లె దవఖానా మెడికల్ ఆఫీసర్ డా. అనిత
గండెరెడ్ల గూడెంలో మెడికల్ హెల్త్ క్యాంపు

**వెంకటాపూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త :** స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో గత వారం రోజులుగా స్పెషలాఫీసర్ రవి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ ల ఆధ్వర్యంలో ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. వర్షాకాలం లో సీజన్ వ్యాదులు రాకుండా ఉండేందుకు ప్రజలలో అవగాహన కల్పించేందుకు స్పెషలాఫీసర్ పర్యవేక్షణలో గ్రామపంచాయతీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, ఆరోగ్య సిబ్బంది కలిసి గ్రామంలో అపరిశుభ్ర పరిసరాలను పరిశుభ్రం చేశారు. చెత్త చెదారం, డ్రైనేజీని తొగించారు. దోమలు పెరిగే ప్రాంతాలను గుర్తించి ప్రజలకు సూచనలు ఇచ్చారు, పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధులు వస్తాయనేది డా. అనిత వివరించారు. స్పెషలాఫీసర్ రవి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు పెరుగకుండా నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యాధి సోకిన తర్వాత జాగ్రత్త పడిన దానికంటే వ్యాధి రాకుండా ముందస్తు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం సమస్యాత్మకమైన గంగిరెడ్ల గూడెం వద్దకు చేరుకొని ర్యాలీ నిర్వహించి, ఉచితంగా ఆరోగ్య శిభిరం నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ రవి, కార్యదర్శి ప్రసాద్, పల్లె దవఖానా మెడికల్ ఆఫీసర్ డా. అనిత, ఏఎన్ఎలు స్వర్ణ, వజ్ర, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, కారోబార్ గోస్కుల లక్ష్మయ్య, సిబ్బంది సురేష్, సారంగపాణి, బీరెల్లి తిరుపతి, రాజన్న, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు గ్రామస్థులు పాల్గొన్నారు.

**హ్యాండ్ వాష్ ప్రోగ్రాం నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్లు...**

లక్ష్మీదేవిపేట ఎంపీపీఎస్ ఆవరణలో అంగన్ వాడీ టీచర్లు మద్దెల సంధ్య, కొండ మాధవి, లావణ్యల ఆధ్వర్యంలో విద్యార్థులకు హ్యాండ్ వాష్ ప్రోగ్రాం నిర్వహించారు. విద్యార్థులు చేతులను ఎలా శుభ్రంగా కడుగుకోవాలో ప్రత్యక్షంగా చూపించారు. భోజనం తినే ముందు చేతులను పరిశుభ్రంగా కడుగుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి, ఉపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, సాంబయ్య, అంగన్‌వాడీ ఆయా, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

టిఎస్ యూటిఎఫ్ ములుగు అధ్యక్షులు పోదెం సమ్మయ్య

**ఏటూర్‌నాగారం, ఆగస్టు 08, ప్రభాతవార్త:** ఐటిడిఏ ఏటూర్‌నాగారం ఆధ్వర్యంలో ఉన్నటువంటి గిరిజన సంక్షేమ పాఠశాల హైస్కూల్ అసిస్టెంట్ బధిలీలలో అన్ని పాఠశాలలో ఖాళీలను భర్తీ చేయాలని టిఎస్ యూటిఎఫ్ ములుగు అధ్యక్షులు పోదెం సమ్మయ్య ప్రభుత్వాన్ని కోరాయి. గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఐటిడిఏ ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ఖాళీలు చూపించ కుండా కొన్ని పోస్టులను బ్లాక్ చేయడం వల్ల సీనియర్ ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఎస్‌జిటిల నుండి స్కూల్ అసిస్టెంట్ పధోన్నతుల కోసం తయారు చేస్తున్న సీనియారిటీ జాబితాను ఆర్డర్ ఆఫ్ సెలక్షన్ మెరిట్ ప్రకారం చేయాలని అన్నారు. పుట్టిన తేదీని కాని, డేట్ ఆ ఫ్ జాయినింగ్ గాని పరిగణలోకి తీసుకోకూడదన్నారు. ఆశ్రమ పాఠశాలలో పోస్టులను మహిళా ఉపాద్యాయులచే భర్తీ చేసిన తరువాత మిగిలిన ఖాళీలను ఆర్డర్‌ఆఫ్ మెరిట్ ప్రకారం జెంట్ ఉపాధ్యాయులతో భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ కార్యదర్శి కొండ చెంచయ్య, ఏటిఎఫ్ జిల్లా అ ధ్యక్షులు మైపతి సంతోష్ కుమార్, ఏటిఏ అ ధ్యక్షుడు ఈసం రమేష్, టిడబ్ల్యూటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొక్కెర రమేష్, ఉపాధ్యా యులు గడ్డం లక్ష్మీనారాయణ, పి.కవిత, బి. కిషన్ పాల్గొన్నారు.



## గ్రామాలను పరిశీలించిన మండల స్పెషలాఫీసర్

సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తగా ఉండాలి
స్పెషలాఫీసర్ సిహెచ్, రవీందర్ రెడ్డి



**వెంకటాపూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త :**పచ్ఛదనం స్వచ్ఛదనం కార్యక్రమం మండల స్పెషలాఫీసర్ సిహెచ్. రవీందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని 23 గ్రామపంచాయతీలకు గాను 7వ తేదీన 10 గ్రాయ పంచాయతీలను, 8వ తేదీన 12 గ్రామ పంచాతీయలను పరిశీలించారు. గ్రామాలలోని వాటర్ ట్యాంక్‌లను వాటి చుట్టూ పరిసరాలు మరియు రోడ్లు డ్రైనేజీలలు, క్లోరినేషన్ పనులు, బ్లీచింగ్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కమ్యూనిటీ సోక్ పిట్స్, వ్యక్తిగత మరుగుదొడ్లు మొదలగు వాటిని పరిశీలించి తగు ఆదేశాలు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మండల పరిధి అధికారులు, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## జాతీయ రహదారిపై గుంతలు పూడ్చిన పోలీసులు

పోలీసుల సేవలకు శభాష్ అంటున్న ప్రజలు





**ఏటూర్‌నాగారం, ఆగస్టు 08, ప్రభాతవార్త:** మండలంలోని చిన్న బోయినపల్లి, తాడ్వాయి మధ్యగల 163 జాతీయ రహదారి గుంతలు పడటంతోములుగు జిల్లా ఎస్పీ శబరీష్, ఏటూర్‌నాగరాం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సిఐ శ్రీనివాస్ సూచనల మేరకు ఏటూర్‌నాగారం ఎస్ఐ తాజుద్దీన్ పర్యవేక్షణలో సిబ్బంది గురువారం గంతలు పూడ్పించడం జరిగింది. దీంతో ప్రజలు, వాహనదారులు పోలీసుల సేవలను అభినందించారు. ఈ సందదర్భంగా ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై గుంతలు ఏర్పడ్డంతో నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిందని, దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గుంతలు పూడ్చడం జరిగిందని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా గుంతల్లో నీళ్లు నిలచి ఉంటాయని, వాహనదారులు తగు జాత్రలు పాటించి ప్రయాణించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపదరాని, సీట్ బెల్టులు పెట్టుకోవాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్ధీన్ సూచించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వ్యహరిస్తున్న అధికారులు

*ఏటూర్‌నాగారం, ఆగస్టు 08, ప్రభాతవార్త:*

వర్షాకాలంలో వచ్చేటువంటి సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు గండేపల్లి నర్సయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్‌పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని డ్రైనేజీలు సరిగ్గా లేకపోవడంతో నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెంది విజృంభించడం వల్ల ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదిరత వైరల్ జ్వరాలతో అనారోగ్యంపాలవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి వాడ వాడలలో ఉన్న డ్రైనేజీలలో బ్లీచింగ్ చల్లించాలని, దోమల మందు పిచికారి చేయించి ప్రజలను విషజ్వరాల భారినుండి కాపాడాలని అన్నారు. అలాగే ప్రతి వాడలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమం బీసీ మండల నాయకులు భట్టు రమేష్, గోగు సతీష్, దేపాక శ్రీరామ్, బాసాని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అగ్రోస్‌రైతుసేవా కేంద్రాల్లో సబ్సిడి ఎరువులు

*ప్రభాతవార్త కన్నాయిగూడెం*

మండలంలోని అగ్రోస్‌రైతు సేవా కేంద్రాలలో సబ్సిడి ఎరువులను ఉపయోగించుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు నరెడ్ల శ్రీధర్ అన్నారు. గురువారం గుర్రేవులగ్రామంలోని రైతులకు సబ్సిడి యూరియాను అందిచడం జరిగింది. ఈ వ్యవసాయ సిజన్‌లో యూరియా 266 రుపాయలకు అగ్రోస్ రైతుసేవా కేంద్రాలలో అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా వ్యవసాయ అధికారి విజయ్‌చందు, మండల వ్యవసాయ అధికారి వేణుగోపాల్, ఎఇఓ కళ్యాణి, రైతులు పూజరి వెంకన్న, పూజరి కిశోర్, అలం నాగేశ్వరావు, మధుకర్, అలం బాబు పాల్గోన్నారు.

# గురుకుల, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పనకు ప్రతిపాదనలు అందించాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

గురుకుల, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పనకు ప్రతిపాదనలు అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయపు మినీ కాన్ఫరెన్స్ హాల్లో సిపిఓ, ఎస్సి సంక్షేమ, గురుకుల, బిసి మైనార్టీ జ్యోతిబా పూలే, విద్యా, పంచాయతీ రాజ్, విద్యుత్, మిషన్ భగీరథ, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని సంక్షేమ శాఖాల వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పనకు మండల ప్రత్యేక అధికారులు, ఆయా శాఖల మండల ప్రత్యేక అధికారులు, ఆయా శాఖల సంక్షేమ అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ప్రిన్సిపాల్స్ ప్రతిపాదనలు అందజేయాలని ఆదేశించారు. గోడలు తడవడం విద్యుత్ ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని, విద్యుత్ అధికారులు తనిఖీ నిర్వహించి విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. బుధవారం నిర్వహించిన సంక్షేమ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పలు సమస్యలు తన దృష్టికి తెచ్చారని తెలిపారు. లో ఓల్టేజి విద్యుత్ సమస్య పరిష్కారానికి టు ఫేజ్ సరఫరా ఉన్న వసతి గృహాలకు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి గురుకుల, సంక్షేమ పాఠశాలలకు మంచినీరు



సరఫరా చేయాలని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ ద్వారా ఆర్.ఓ ప్లాంటలను ఏర్పాటు చేయాలని, సోలార్ వాటర్ హీటర్లు, సోలార్ సిస్టమ్, గురుకుల పాఠశాలలో ప్రహరీ గోడ, భవనాలలో లికేజీలు, కిచెన్ షెడ్, ఫెన్సింగ్, గేట్లు, ఏర్పాటుకు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ శామ్యూల్, ఎస్సి, బిసి సంక్షేమ అధికారులు సునీత, శైలజ, పంచాయతీ రాజ్ ఈఈ దిలీప్, డీఈఓ రాజేందర్, ఎస్సీ జిల్లా సమన్వయ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

## వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝా

హన్మకొండ జిల్లాబ్యూరో– ప్రభాతవార్త:

కాలేజీల్లో విద్యార్థులు ర్యాగింగ్ లాంటి విష సంస్కృతికి పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝా అన్నారు. నూతనముగా ఉన్నత విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ కళాశాలల్లో ర్యాగింగ్ భూతాన్ని కట్టడి చేయాలనే లక్ష్యంతో ర్యాగింగ్‌పై విద్యార్థులు అవగాహన కల్పిస్తూ వరంగల్ పోలీస్ కమీషనర్ గురువారం ఓ ప్రకటన చేశారు. విద్యార్థులు తమ భవిష్యత్‌ను నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలకపాత్ర పోషిస్తుందని, అలాంటి విద్యార్థి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని కళాశాల విద్యార్థుల మధ్య స్నేహపూరిత వాతావరణం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. సీనియర్లు, జూనియర్లు అని కాకుండా సీనియర్లు జూనియర్ల మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ స్నేహితులుగా పెద్దన్న పాత్ర పోషిస్తూ జూనియర్లకు మార్గదర్శకులుగా ఉండాలన్నారు. ర్యాగింగ్ అనేది అత్యంత అమానుష చర్యని, తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదని ర్యాగింగ్ లంటి కేసుల్లో ఇరుక్కుంటు వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడి విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. నరదాలకు వెళ్లి కష్టాలను కొని తెచ్చుకోవద్దని తల్లిదండ్రులు ఈపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.



అత్యవసర సమయాల్లో 100 నెంబర్ సమాచారం అందించాలని పోలీస్ కమీషనర్ విద్యార్థులకు సూచించారు.

# వీధికుక్కలపట్ల మానవీయ దృక్పథం కలిగి ఉండాలి

## పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్ వేయించాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

జనగామ టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త :

వీధికుక్కలకు శస్త్ర చికిత్స ఒక్కటే మార్గం కాదని, అందరూ మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. స్వచ్ఛ–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్నిపశువైద్య కేంద్రాలలో కుక్కలకు రెబీస్ వ్యాధి నిరోధక టీకాలను ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లాకేంద్రంలో నిర్వహించిన శిబిరంలో జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా ముఖ్య అతిథిగా పాల్గొని వీధికుక్కలపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియచేస్తూ వాటిపట్ల మానవీయ దృక్పథంతో ఉండాలన్నారు. పెంపుడు కుక్కలకు తప్పకుండా వ్యాక్సిన్ వేయించాలని, కుక్క కరిచాక ఆందోళన చెందకుండా వెంటనే టీకా వేయించుకోవాలన్నారు. నిరంతరం ఈ టీకామీద పీహెచ్‌సీలలో సబ్‌సెంటర్‌లలో అవగాహన కల్పించాలన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద జనగామలో అనిమల్ బర్త్ కేర్ సెంటర్ ప్రారంభించామని, ఇందులో ప్రతీ వీధికుక్కకి ఆపరేషన్ చేస్తున్నారన్నారు. ఎక్కడ ఎక్కువ వీధికుక్కలు ఉన్నాయో విడతల వారిగా వాటికి ముందు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. వీధి కుక్కలపట్ల వ్యవహరించాల్సిన తీరుపైన ప్రతీ స్కూల్, కాలేజీలో యువతకు పేట్ అసోసియేషన్ వారు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు అవగాహన ఇవ్వాలన్నారు. తన్నడం, కొట్టడం లాంటి పనులు చేయకుండా వాటిపట్ల ఎలా ఉండాలో వారికి చెప్పాలన్నారు. పెంపుడు కుక్కలను రక్షించుకుంటూనే వీధికుక్కలతో కూడా మంచిగా వ్యవహరించాలన్నారు. వీధికుక్కలకు శస్త్ర చికిత్స ఒక్కటే మార్గం కాదని అందరూ మానవీయ దృక్పథంతో వ్యవహరించాలన్నారు. వీధికుక్కల దాడి అనేది సామాజిక సమస్య అని అందరూ బాధ్యత తీసుకుంటేనే కుక్కల దాడి సంఘటనలు తగ్గుతాయన్నారు. గురువారం నిర్వహించిన శిబిరంలో 54కుక్కలకు రెబీస్ వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ ఎస్‌ఎల్.మనోహర్ తదితరులు పాల్గొన్నారు.





# నేటి ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి

గార్ల, ఆగస్టు8 ప్రభాతవార్త:

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శుక్రవారం మండలంలో ప్రతి ఆదివాసీ ఘనంగా జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఆదివాసి టీచర్స్ రాష్ట్రకార్యవర్గ సభ్యులు రామచంద్రు గురువారం ఒక పత్రికా ప్రకటనలో కోరారు. మండల కేంద్రంలోని కొమరంభీం విగ్రహం వద్ద ర్యాలీ ప్రారంభించి ప్రధానపుర వీధుల గుండా ర్యాలీగా బయలుదేరి మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం సెంటర్‌లోని తుడుందెబ్బ దిమ్మెవద్ద ఆదివాసీ పతాక ఆవిష్కరణ జరుపబడునన్నారు. అనంతరం మండల ఆదివాసీ ఐక్యవేదిక భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించడం జరుగుతుందని మండల ఆదివాసీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, చిరుద్యోగులు, అన్ని గ్రామాల ఆదివాసీ నాయకులు, రాజకీయాలకు అతీతంగా అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# సహ విద్యార్థులతో సఖ్యతగా ఉండాలి...

## ర్యాగింగ్‌కు పాల్పడవద్దన్న జిల్లా ఎస్పీ డా॥ శబరీష్, ఐపిఎస్.



ములుగు క్రైమ్, ఆగస్టు 08, ప్రభాతవార్త :

ములుగు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ర్యాగింగ్ నియంత్రణపై స్థానిక కళాశాల ప్రిన్సిపల్, యాజమాన్యంతో జిల్లా ఎస్పీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కళాశాలలు ప్రారంభమైనందున ర్యాగింగ్ నియంత్రణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి వివరించారు. పాఠశాలలు, కళాశాలలో యాంటీ – ర్యాగింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని. ప్రతి కళాశాలలో ఒక ప్రత్యేక నోడల్ అధికారాని నియమించాలని విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో విద్యను అభ్యసించేలా ఏర్పాట్లను చేపట్టాలని తెలియజేశారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే పోలీసులను ఎలా ఆశ్రయించాలి ఎలా అప్రమత్తంగా వ్యవహరించాలి అనే దానిపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా పోలీస్ శాఖ ద్వారా అవగాహనా కార్యక్రమాలు చేపడతామని స్థానిక పోలీస్ స్టేషన్ అధికారులు సైతం ప్రతి కళాశాలలో విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తారని గోడ ప్రతుల ద్వారా ర్యాగింగ్ పాల్పడితే కలుగు నష్టాలను తెలియపస్తామని ఎస్పీ తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థిని విద్యార్థులకు తెలియజేస్తూ: ర్యాగింగ్‌కు పాల్పడితే యాంటీ – ర్యాగింగ్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని తద్వారా వారి జీవితం అందకారమయం అవుతుందని ఇతర కాలేజీలో కూడా వారికి అడ్మిషన్ లభించదని ఈ విషయాన్ని ప్రతి ఒక్క తల్లితండ్రి గమనించి వారి పిల్లలకు తగు మార్గదర్శకాలను తెలియచరచాలని ఎస్పీ కోరారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే వెంటనే పోలీసువారికి డయల్ 100 లేదా 8712670120 అను నెంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లాఒల గల గవరనమెంట్ డిగ్రీకాలేజ్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ మహర్షి డిగ్రీ కాలేజ్, సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ /ఆకారం, మోడల్ స్కూల్ మరియు మోడల్ జూనియర్ కాలేజ్ టియస్‌ఆర్.యస్. స్కూల్ కళాశాల ప్రిన్సిపల్స్ / యాజమాన్యం ములుగు డిస్పీ రవీందర్, సీఐ శంకర్ ములుగు ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# హై కోర్టు ఎజిపిగా రూహీ నబీల నియామకం

## వరంగల్‌కు దక్కిన గౌరవం

హన్మకొండ జిల్లా బ్యూరో–ప్రభాతవార్త



హన్మకొండ జిల్లా కేంద్రానికి చెందిన రూహీ నబీల తెలంగాణ హైకోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమించినట్లు గురువారం ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. చిన్ననాటి నుండే న్యాయవాద వృత్తిపై మక్కువతోనున్న రూహీ ఇంటర్ వరకు హన్మకొండలో చదివి, ఎల్ఎల్‌బి, ఎల్ఎల్ఎం ఉస్మానియా యూనివర్సిటీ కళాశాలలో చదివి ఉత్తీర్ణురాలైంది. తన తండ్రి మహమూద్ వరంగల్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా,ప్రభుత్వ న్యాయవాదిగా పని చేశారు. తండ్రి బాటలో నడిచి తండ్రిని మించిన తనయ లాగా 2016లో తెలంగాణ బార్ కౌన్సిల్‌లో తన పేరు నమోదు చేసుకొని న్యాయవాదిగా మొదట వరంగల్ కోర్టులో పని చేసి,ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం కోసం తెలంగాణ హైకోర్టులో తన ప్రాక్టీసు మొదలు పెట్టింది. రూహీ క్రమశిక్షణ,పని విధానం చూసిన తెలంగాణ ప్రభుత్వం తనను ఎజిపిగా నియమించింది. చిన్న వయస్సులోనే ఎజిపి సాధించిన రూహీ నబీలకు మంచి భవిష్యత్ ఉంది. నా యొక్క విధులలో బాధ్యత అప్పగించిన న్యాయ అధికారులకు,ప్రభుత్వ పెద్దలకు రూహీ కృతజ్ఞతలు తెలిపారు. రూహీ నబీల ఎజిపిగా నియామకం పట్ల కేసముద్రం మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంట సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు సూరపనేని నాగేశ్వర్ రావు, మాజీ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద్ మోహన్, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీవన్ గౌడ్, హన్మకొండ బార్ అసోసియేషన్ నాయకులు జంగ స్వప్న, రమాదేవి, న్యాయవాదులు సాయిని నరేందర్, రెహమాన్, ఆండాలు, రాధిక శర్మ, శిరీష్, పరిస్మిత సైకియా,ముఖ్రం ఖాన్, వెన్నపూజ పరుషరాజ్ తదితరులు అభినందించారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



**వరంగల్ క్రైమ్, ఆగస్టు 08, ప్రభాతవార్త :** కాలేజీల్లో విద్యార్థులు ర్యాగింగ్‌లాంటి విష సంస్కృతికి పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు. నూతనముగా ఉన్నత విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ కళాశాలలో ర్యాగింగ్ భూతాన్ని కట్టడి చేయాలనే లక్ష్యంతో రాయగింగ్‌పై విద్యార్థులు అవగాహన కల్పిస్తూ వరంగల్ పోలస్ కమిషనర్ గురువారం ఓ ప్రకటన చేశారు. విద్యార్థులు తమ భవిష్యత్‌ను నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి విద్యార్థి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని కళాశాల విద్యార్థుల మధ్య స్నేహపూరిత వాతావరణం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. సీనియర్లు, జూనియర్లు అని కాకుండా సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ స్నేహితులుగా పెద్దన్న పాత్ర పోషిస్తూ జూనియర్లకు మార్గదర్శకంగా ఉండాలన్నారు. ర్యాగింగ్ అనేది అత్యంత అమానుష చర్యని, తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదని, ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుకుంటే వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారు. ఇలాంటి చర్యలకు పాల్పడి విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. సరదాలకు వెళ్ళి కష్టాలను కొని తెచ్చుకోవద్దని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండాఇ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అలాగేకళాశాల యాజమాన్యంతో పాటు అధ్యాపకులు తరచూ కొత్తగా చేరిన విద్యార్థులతో సంప్రదిస్తూ వారిలో ర్యాగింగ్ మహమ్మారిని వ్యతిరేకించే విధంగా ఆత్మవిశ్వాసం ధైర్యం పెంపొందించాలి. ఎవరైనా కళాశాలల్లో ర్యాగింగ్‌కు పాల్పడుతున్నట్లుగగాని, ర్యాగింగ్ గురివుతున్నట్లుగా విద్యార్థులు మౌనంగా ఉండకుండా తక్షణమే డయల్ 100 నంబర్ సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు.




## వంతెన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

### నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలన

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజ వాకడే





**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ఆగస్టు 08, ప్రభాతవార్త :** నిర్దేశిత గడువులోగా నయీం నగర్ వంతెన నిర్మాణ పనులను పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. నయీం నగర్ ప్రాంతంలోని ప్రధాన రహదారిపైన నిర్మితమవుతున్న వంతెన నిర్మాణ పనులను కమిషనర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 9న ఈ వంతెన ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు జరుగుతున్న తరుణంలోనిర్మాణ పనులను ఈనెల 20వ తేదీలోగా పూరిత చేయాలని ఆదేశించిన కమిషనర్ ఇరిగేషన్ అధికారులు సైడ్ వాల్ నిర్మాణ పనులలో వేగతం పెంచాలని నాలాకు చెందిన అన్ని అవుట్‌లైన్ పైపులను బ్రిడ్జి క్రింది వైపున అనుసంధానం చేయాలని బ్రిడ్జి నిర్మాణంపూర్తయిన వెంటనే డివైడర్లను ఏర్పాటుచేసి సుందరీకరించాలని కమిషనర్ ఆదేశించారు. ముఖ్యంగా నాఆకు చెందిన ఆక్రమణల సమాచారాన్ని సిటీ ప్లానర్‌ను బల్దియా కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ఇంచార్జి ఎస్.ఈ. రాజయ్య సిటీ ప్లానర్ శైలజ, ఎస్‌హెచ్ (జాతీయ రహదారుల) ఈఈ మనోహర్ డి ఈ శ్యామ్‌మోహన్ రెడ్డి ఏఈలు దొడ్డిపాటి హరికుమార్, విజయలక్ష్మి తదితరులుపాల్గొన్నారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

### వరంగల్ పోలీస్‌కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

**వరంగల్ క్రైమ్, ఆగస్టు 08, ప్రభాతవార్త :**

కాలేజీల్లో విద్యార్థులు ర్యాగింగ్ లాంటి విష సంస్కృతికి పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు. నూతనముగా ఉన్నత విద్యాసంవత్సరం ప్రారంభవమవుతున్న వేళ కళాశాలలో ర్యాగింగ్ భూతాన్ని కట్టడి చేయాలనే లక్ష్యంతో ర్యాగింగ్ పై విద్యార్థులు అవగాహన కల్పిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ఓ ప్రకటనచేశారు. విద్యార్థులు తమ భవిష్యత్‌ను నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి విద్యారిథ భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని కళాశాల విద్యార్థుల మధ్య స్నేహపూరిత వాతావరణం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. సీనియర్లు జూనియర్లుఅని కాకుండా సీనియర్లు జూనియర్లుకు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ స్నేహితులుగా పెద్దన్న పాత్ర పోషిస్తూ జూనియర్లకు మర్గాదర్శకంగా ఉండాలన్నారు. ర్యాగింగ్ అనేది అత్యంత అమానుష చర్యని, తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదని. ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుక్కుంటే వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారు. ఇలాంటి చర్యలకు పాల్పడి విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. సరదాలకు వెళ్ళి కష్టాలను కొని తెచ్చుకోవద్దని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అలాగే కళాశాల యాజమాన్యంతో పాటు అధ్యాపకులు తరుచూ కొత్తగా చేరిన విద్యార్థులతో సంప్రదిస్తూ వారిలో ర్యాగింగ్ మహమ్మారిని వ్యతిరేకించే విధంగా ఆత్మ విశ్వాసం ధైర్యం పెంపొందించాలి. ఎవరైనా కళాశాలల్లో ర్యాగింగ్‌కు పాల్పడుతున్నట్లుగగాని, ర్యాగింగ్ గురివుతున్నట్లుగా విద్యార్థులు మౌనంగా ఉండకుండా తక్షణమే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందంచాలని పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు.

# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో కార్పొరేటర్

**పోచమ్మమైదానం కార్పోరేషన్, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నాలుగవరోజుఓ భాగంగా 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అబ్బని కుంటలో మున్సిపల్ అధికారులు, సానిటరీ జవాన్లు, ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, ఎఎన్ఎమ్‌లతో కలిసి వీధి - వీధిలో ఫీవర్ సర్వే నిర్వహించడం అలాగే ఇంటి పరిసరాలు పరిశుభ్రం గురించి ఇంటి - ఇంటికి తిరిగి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మన ఇంటిని ఎంత శుభ్రంగా చూసుకుంటామో అలాగే ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలతో పాటు వీధి పరిసరాలను సైతం పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అలాంటి పనికి మున్సిపల్ కార్మికులు ఉన్నారుగా అనే భావన సానిటేషన్ కార్మికులపై చూపరాదని స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంపై అవగాహన పెంచుకొని తద్వారా రోగాల భారిన పడకుండా, ఆరోగ్యవంతులుగా జీవించాని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు, సిబ్బంది స్థానిక నాయకులు రాజు, సాగర్, నాగరాజు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





## మంత్రికి దన్యవాదాలు తెలిపిన ముస్లిం మత పెద్దలు

**వరంగల్, ఆగస్టు 08, ప్రభాతవార్త :**

వరంగల్ తూర్పు నియోజకవర్గం 21వ డివిజన్ పరిధిలోని ముస్లింల గ్రేవ్ యార్డ్స్ నందు వర్షం నీళ్ళు నిలిచి ఇబ్బందులు పడుతున్నారని ఈ విషాన్నిస్థానిక కార్పొరేటర్ రాష్ట్రమంత్రివర్యులు కొండా సురేఖ దృష్టికి తీసుకుపోగా వారు స్పందించి మొరం పోయింటకు గాను 5 లక్షల రూపాయలు మంజూరు చేయడంపై మంత్రికి నగర మేయర్‌కు ముస్లిం మత పెద్దలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గువారం మొరం పొయాల్సిన స్థలం పరిశీలన నిమిత్తం గ్రేవ్ యార్డ్ అధ్యక్షులు మోసిన్ నేతృత్వంలో కార్పొరేటర్ పుర్జాన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ అయూబ్ సైఫుద్దీన్, అజర్ బాయ్ ఏజాస్ బై, యాకూబ్ పాషా, మాజీ కార్పొరేటర్ షాదీఖానా మాజీ చైర్మన్ ఆజం, గ్రేవ్ యార్డ్ కమిటీ సభ్యుతో పాటు మున్సిపల్ అధికారులు పరిశీలించారు.



# మంగపేట మండలంలో విజృంభిస్తున్న డెంగ్యూ

### రమణక్కపేటలో డెంగ్యూతో మహిళ మృతి

### మొక్కుబడిగానే వైద్య శిభిరాలు

### ఇంటింటికీ జ్వరాలే. నాగేంద్ర కుమార్

**మంగపేట ఆగస్టు8, ప్రభాతవార్త**

మంగపేట మండలంలో జ్వరాలు విజృంభిస్తున్నాయి. రమణక్కపేటలో



బుధవారం తెల్ల ప్రవళిక డెంగ్యూ జ్వరంతో మృతి చెందారు. రమణక్కపేటలో వైద్య శిభిరాలు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నా పట్టించు కోవడం లేదని మాల మహానాడు మండల అధ్యక్షులు మంచాల నాగేంద్రకుమార్ ఆరోపించారు. మంగపేట మండలంలో జ్వరాలు విజృంభిస్తున్నాయి దోమల నివారణకు సంబందిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదు, పంచాయతీ అధికారులు పట్టించు కోవడం లేదని ఆయన ఆరోపించారు. గ్రామంలో ప్రతీ ఇంటిలో జ్వరాలతో బాదపడుతున్న వారే కనిపిస్తున్నారు. గతంలో కూడా అనేక మంది జ్వరాలతో మృత్యువాత పడిన సందర్బాలు అనేకం ఉన్నాయి. గ్రామంలో ఫీవర్ సర్వే కూడా నిర్వహించడం లేదని అనేక సార్లు వైద్యశాలకు వెళ్ళి చెప్పినా పట్టించు కోవడం లేదని మాగ్రామంలో వైద్య శిభిరాలు ఏర్పాటు చేయండి అని డీఎంహెచ్ఓ అప్పయ్యకు కూడా తెలిపినా పట్టించుకో లేదని స్థానికంగా ఎంబీబీఎస్ వైధ్యులు ఉన్నా ఆర్ఎంపీల తోనే వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారికి వచ్చీ రాని వైద్యంతో చికిత్స చేయించుకోవాల్సి వస్తుందని తీరా రోగం ఎక్కువై చేయిదాటే పరిస్థితి వస్తే పెద్దాసుపత్రులకు పరుగులు తీయాల్సి వస్తుందని ఈలోపే ప్రాణాలు పోతున్నాయని ఆమన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రమణక్కపేటలో జ్వరాలతో అనేక మంది మృతి చెందారు. గ్రామంలో దోమలు విజృభిస్తుంటే వాటి నివారణకు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో అధికారులు సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి రమణక్కపేటలో ఇంటింటా ఫీవర్ సర్వేలు చేయించాలని రోగులను గుర్తించి రక్త పరీక్షలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పరిస్థితి తీవ్రంగా ఉంటే పెద్దాసుపత్రులకు పంపాలని ఆయన కోరారు.

# దాడిచేసిన వారిని సస్పెండ్ చేయాలి

**- బార్ అసోసియేషన్**

**ఆధ్వర్యంలో నిరసన దీక్షలు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
జనగామ పోలీస్‌స్టేషన్ ఆవరణలో న్యాయవాద దంపతులపై జరిగిన దాడికి నిరసనగా జిల్లా బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎనగందుల చంద్రరుషి పిలుపు మేరకు గురువారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. ఈసందర్భంగా జనగామ జిల్లాకోర్టు ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33జిల్లాల బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈనెల 8, 9తేదీలలో న్యాయవాదులు గద్దల అమృతరావు, కవితలపై దాడికి పాల్పడిన పోలీసులు సీఐ రఘుపతిరెడ్డి, ఎస్ఐ తిరుపతి, ఎస్ఐ శ్వేత తోపాటు ఇతర ఇబ్బందిని సస్పెండ్ చేయాలని డిమాండ్‌చేస్తూ గురువారం నిరసన దీక్షలను చేపట్టారు. ఈసందర్భంగా జనగామ జిల్లా బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎనగందుల చంద్రరుషి బాధిత న్యాయవాద దంపతులతోపాటు దీక్షలో వారికి మద్దతుగా కూర్చున్న తోటి న్యాయవాదులకు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. అనంతరం బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చంద్రరుషి పాల్గొని మాట్లాడుతూ జనగామ పట్టణంలో న్యాయవాద దంపతులు కేసు విషయంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వెళ్లితే స్టేషన్ ఆవరణలో పోలీసులు జరిపిన చర్య అనాగరికం అని, ఇది సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే రోజు అని, దీనిని ప్రజాస్వామ్య వ్యవస్థను గౌరవించే ప్రతీ



ఒక్కరూ ఖండించాలన్నారు. అలాగే ఈ దాడిలో అత్యుత్సాహం ప్రదర్శించిన సీఐ, ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బందిని వెంటనే విధులనుంచి తొలగించి సస్పెండ్ చేయాలని డిమాండ్‌చేశారు. చట్టాన్ని రక్షించాల్సిన వారే చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే న్యాయం ఏం జరుగుతుందని, చట్టం ఎవరిపక్షం న్యాయం ఎవరిపక్షమో ఈ ఘటన వల్ల సమాన్యప్రజలకు తెలిసేలా చర్య తీసుకుంటామన్నారు. తప్పు ఎవరుచేసినా శిక్షార్హులే కానీ చట్టానికి బదులుగా ఉన్నవారే చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటే న్యాయం చట్టానికి అట్టుకట్టలా ఎలా నిలబడుతుందో అనేక సంఘటనలు చరిత్రలో చూశామన్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు జాప్యంచేస్తూ దోషులను రక్షించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. తక్షణమే దాడికి పాల్పడిన సంబంధిత పోలీస్ అధికారులను బేషరతుగా విధులనుంచి తప్పించి వారిపై చట్ట, న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఘటనపై న్యాయవాదులు విధులను బహిష్కరించారని, వెంటనే చర్యలు చేపట్టకుంటే పోరాటం ఉధృతం చేస్తామని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్టు తీసుకరావాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో వైస్‌ప్రెసిడెంట్ బాలకిషన్‌గౌడ్, జనరల్ సెక్రటరీ నక్కసిద్దులు, ట్రెజరర్ చంద్రశేఖర్, లైబ్రరీ సెక్రటరీ గొంగడి నరసింహులు, పసునూరి మురళి, నల్లరేణుక నిరసన దీక్షలు పాల్గొనగా, సీనియర్ న్యాయవాదులు ఎం.జాన్‌రెడ్డి, శ్రీరాంశ్రీనివాస్, నాగరాజ్‌శర్మ, మహీధర్‌రావు, బిట్ల వెంకటనర్సయ్య, ఎ.లక్ష్మణ్‌స్వామి, కోటశంకర్, ఎండబట్ల టి.రాజయ్య, పరశురాములు, అశోక్‌వర్ధన్‌రెడ్డి, ఇర్రి అశోక్, ఉమాపతి, రామకృష్ణ, గొంగిడి నర్సింహులు, ముజీబ్, బిట్లగణేష్, సంపత్, యుగేందర్, శ్రావణ్‌కుమార్, శ్రీనివాస్, రవి, మేకల స్వప్న, బిర్రు స్వప్న, భవాని, జ్యోష్న, రాధిక, రేఖ పాల్గొన్నారు.

**- అడ్వకేట్ దంపతుల కేసు విషయమై సీఐ, ఎస్ఐ బదిలీ...:**

జనగామ పోలీస్‌స్టేషన్ ఆవరణలో న్యాయవాద దంపతులపై జరిగిన దాడికి నిరసనగా జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టగా పోలీసు ఉన్నతాధికారులు ఎట్టకేలకు గురువారం సాయంత్రం సదరు అధికారులపై చర్యలు తీసుకున్నారు. ఈసందర్భంగా జనగామ సీఐ ఎల్ తిరుపతిరెడ్డి, ఎస్ఐ పి.తిరుపతి లను పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు బదిలీ చేయగా కానిస్టేబుల్ బి.కరుణాకర్‌ను ఏఆర్ అటాచ్ చేయడంతోపాటు సీసీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న దామోదర్‌రెడ్డిని జనగామ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఎన్నికల ఓటర్‌లిస్ట్ రూపకల్పనకు చర్యలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడిన నేపథ్యంలో గ్రామాల వారీగా ఓటర్ల నివేదిక రూపొందించేందుకు పక్కా ప్రణాళిక అవసరమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పంచాయతీ ఎన్నికల కొరకు ఓటర్ల లిస్ట్‌రూప కల్పనపై అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి సంబంధిత రెవెన్యూ పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఓటర్ల నివేదిక రూపొందించేందుకు నియోజకవర్గం వారీగా పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనీలు అవగాహన పరిచారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గం ఓటర్ జాబితా తీసుకొని నియోజకవర్గం వారీగా గ్రామపంచాయతీ ఓటర్ల నివేదిక రూపొందించాలని, వార్డు వారీగా బీఎల్‌ఓలతో పంచాయతీ సెక్రటరీలు ఓటరు నివేదిక తయారుచేయాలని, అనంతరం ఆయా గ్రామ ఓటర్ల సంఖ్యతో వార్డుల వారీగా ఇంటినెంబర్లతో రూపొందించిన ఓటర్ల సంఖ్యసరిపోవాలన్నారు. మార్పులు, చేర్పులు అనంతరం పరిశీలించడం జరుగుతుందన్నారు. సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీఆర్‌డీఓ ఎన్.వసంత, ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, ఏవోరవీందర్, మాస్టర్ ట్రైనీలు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## దేశంలో అస్థిర రాజకీయ పరిస్థితుల్లోనే పార్టీ పెరుగుదలకు అవకాశం

**-సీపీఐరాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు**

*జనగామ టౌన్, ఆగస్టు 8 (ప్రభాతవార్త) :*
దేశంలో బూర్జువ పార్టీలు అవలంభిస్తున్న పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీలు పెరుగుదలకు మంచి అవకాశాలు ఉన్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం జనగామలో సీపీఐ పార్టీ జనగామ జిల్లా నిర్మాణ విస్తృత సమావేశంలో శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నేడు మోడీ బీజేపీ దేశంలో ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు, బీహార్ నితీష్‌కుమార్ అనే రెండు కర్రలపై ఆధారపడి పాలన సాగిస్తున్నారంటే వారికి మాత్రమే ఈ దేశ బడ్జెట్‌లో వేలకోట్లరూపాయలు కేటాయించి విభజన సందర్భంగా తెలంగాణకు ఇచ్చిన హామీలను పట్టించుకోకపోవడం చూస్తుంటే ఎలాంటి పక్షపాత వైఖరి మోడీ అనుసరిస్తున్నారో దేశప్రజలు గమనిస్తున్నారన్నారు. మోడీ తప్పుడు విధానాల వల్ల దేశంలో కేంద్ర, రాష్ట్ర సంబంధాలు దెబ్బతిని, అనేక సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌పార్టీ, కేసీఆర్ నియంతృత్వ రాచరిక పాలనకు ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడినా బీఆర్ఎస్ నాయకుల్లో ఏమాత్రం ఆత్మవిమర్శ లేకపోవడం ప్రజలు ఎనుకున్న ప్రజాపాలనపై విమర్శలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. శ్రామిక జనరైతు కూలీల పక్షం నిలబడి పోరాటాలు చేసునతన్న కమ్యూనిస్టులకు రాబోయే రోజుల్లో మంచి అవకాశాలు ఉన్నాయని, పార్టీ నాయకులు, కార్యకర్తలు గుర్తించి గ్రామాలకు వెళ్లి ప్రజల్లో మమేకమై వారి కష్టసుఖాల్లో భాగం పంచుకుని వారిని చైతన్యపరిచి పోరాటాలకు తీసుకరావడం ద్వారా కమ్యూనిస్టు పార్టీలు బాగా అభివృద్ధి చెందుతాయన్నారు. సమావేశంలో జనగామ జిల్లాలో పార్టీ పెరుగుదలకు, ఉన్న ఆటంకాలు, అవకాశాల గురించి జిల్లా కార్యదర్శి రాజారెడ్డి నివేదిక ప్రవేశపెట్టారు. ఈ నివేదికపై పలువురు నాయకులు పాల్గొని తమ మండలంలో ఇంటింటికి సీపీఐ కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి ఈనెల చివరలో ఎమ్మార్వో కార్యాలయం ముందు భారీ ఎత్తున ప్రదర్శనలు చేస్తామని, జనగామ జిల్లాలో భారత కమ్యూనిస్టు పెరుగుదలకోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రాంరెడ్డి, పాతూరి సుగుణమ్మ, ఆదిసాయన్న, ఆకుల శ్రీనివాస్, మంగళంపల్లి జనార్దన్, సొప్పరి సోమయ్య, రావుల సదానందం, జువారి రమేష్, ప్రశాంత్, ఎల్లయ్య, రాములు, కుమారస్వామి, కనకయ్య, రాజు, పాండు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, ఆగస్టు 8 (ప్రభాతవార్త) :*



అంగన్వాడీ సేవలను గర్భిణీలు, బాలింతలు చిన్నారులు సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జిల్లా ప్రాజెక్టు జనగామ అర్బన్ సెక్టార్ అంబేద్కర్ నగర్‌లోని అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిపాలతోనే శిశువుకు రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఎదుగుతారని వివరించారు. ఆరునెలలు దాటిన పిల్లలకు తల్లిపాలతోపాటు అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని, పుట్టబోయే పిల్లలు తీవ్ర లోప పోషణ, అతితీవ్ర లోప పోషణ లేకుండా ఉండేందుకు తల్లిరోజు తీసుకునే ఆహారంలో ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు, గుడ్లు, పాలు, గింజధాన్యాలు తీసుకోవాలని గర్భిణీ, బాలింతలకు చెందిన వారి ఇళ్లలోని భర్త, అత్తకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ సేవలను గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే అంగన్వాడీ సెంటర్ అప్‌గ్రేడేషన్‌లో భాగంగా కొత్తగా వేసిన అంగన్వాడీ సెంటర్ యొక్క గోడలపై రంగురంగుల చిత్రాలు, గుర్తులు, అంకెలు, ఆంగ్ల పదాలను కలెక్టర్ పరీక్షించి అభినందించారు. అదేవిధంగా అంగన్‌వాడీ సెంటర్‌లో జామ మొక్కను నాటారు. స్థలం ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలలో రక్తహీనత లేకుండా ఉండేందుకు గాను న్యూట్రీగార్డెన్‌లో ఆకుకూరలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి మాట్లాడుతూ గర్భిణీలు సరైన బరువు ఉండేలా పోషకాలతో కూడిన తగిన ఆహారం తీసుకోవడం ద్వారా పుట్టే బిడ్డ బరువుకూడా సరైన బరువుతోపాటు ఆరోగ్యంగా పుడుతారని తెలిపారు. కార్యక్రమంలో సీడీపీవో రమాదేవి, ఏసీడీపీవో సత్యవతి, జనగామ అర్బన్‌సూపర్‌వైజర్ పూర్ణిమ, స్థానిక కౌన్సిలర్ స్వరూప, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, తల్లులు, ఆయాలు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీచేసిన ఎమ్మెల్యే

*చిల్పూరు, ఆగస్టు 8 (ప్రభాతవార్త) :*



చిల్పూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా 58మంది లబ్దిదారులకు రూ.17.16లక్షల విలువగల సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందచేశారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పథకాల విషయంలో అధికారులు, నాయకులు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి విషయంలో చిత్తశుద్ధితో పనిచేస్తుందని, అభివృద్ధి, సంక్షేమం ఆగకూడదనే లక్ష్యంతో ముందుకు సాగుతుందని అన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్లను అర్హులకు అందించబోతున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఆర్డీవో వెంకన్న, స్పెషల్ ఆఫీసర్ మాధవిలత, పొట్లపల్లి శ్రీధర్‌రావు, మామిడాల లింగారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్, షకీల్, కొయ్యడ రాందాస్ పాల్గొన్నారు.

## రమేష్ మృతిపట్ల ఎమ్మెల్యే కడియం నివాళులు

*చిల్పూరు, ఆగస్టు 8 (ప్రభాతవార్త) :*
చిల్పూరు మండలం చిన్నపెండ్యాల గ్రామానికిచెందిన తాళ్లపల్లి రమేష్ అనారోగ్యంతో మృతిచెందగా ఈవిషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మామిడాల లింగారెడ్డి, సమ్మయ్య, సురేష్, కుటుంబ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిదులు, నాయకులు పాల్గొన్నారు.

# నర్సంపేట మిని స్టేడియంలో మొక్కలు నాటిన డివైఎస్ఓ సత్యవాణి

నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త



స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అండ్ చైర్ పర్సన్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ వరంగల్ అనుమతితో జిల్లా యువజన మరియు క్రీడల అధికారిని వరంగల్ జిల్లా టీవీఎల్ సత్యవాణి ఆధ్వర్యంలో స్వచ్ఛధనం-పచ్ఛధనం కార్యక్రమంలో భాగంగా గురువారం నర్సంపేట మిని స్టేడియంలో డివైఎస్ఓ సత్యవాణి చేతుల మీదుగా మొక్కలు నాటారుజీ సందర్భంగా సత్యవాణి మాట్లాడుతూ నేటి మొక్కలే రేపటి వృక్షాలని,మొక్కలు నాటడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని,పర్యావరణ సమతూల్యం చేయడంలో మొక్కలు కీలకపాత్ర అని,స్టేడియంలో నాటినటువంటి మొక్కలు భవిష్యత్తులో క్రీడాకారులకు,వాకర్స్ కు,క్రీడను వీక్షించే అభిమానుల ఆరోగ్యానికి ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో భాగస్వాములైన నర్సంపేట మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు నల్ల శివశంకర్ రెడ్డి మరియు నర్సంపేట మండల కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు, మాజీ కౌన్సిలర్ పుల్లూరి స్వామి గౌడ్ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులకు మరియు క్రీడాకారులకు అల్పాహారం అందజేశారు. స్టేడియం కోచ్ యాట రవి కుమార్ ముదిరాజ్, స్టేడియం రెజ్లింగ్ కోచ్ సిరపురపు మహేష్, నర్సంపేట జోన్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు సోనబోయిన సారంగపాణి, నర్సంపేట డివిజన్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి గుండేటి రవీందర్ గౌడ్, వరంగల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ సహాయ కార్యదర్శి కోట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## కుమ్మరికుంట కాలనీలో స్వచ్ఛధనం పచ్చధనం కార్యక్రమం

నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త




స్వచ్ఛధనం పచ్ఛధనంలో భాగంగా గురువారం నర్సంపేటలోని ఒకటవ సబ్ సెంటర్‌లో కుమ్మరికుంట కాలనీలో స్వచ్ఛధనం పచ్ఛధనం భాగంగా డిప్యూటీ డిఎంఎన్‌హెచ్ఓ డాక్టర్ ఐ.ప్రకాష్ వైద్య అధికారి డాక్టర్ అరుణ్‌చంద్ర, రాజేంద్రప్రసాద్ హెల్త్ సూపర్వేజర్ రామలింగయ్య హెల్త్ అసిస్టెంట్ సంజయ్, ఏఎన్ఎం సునీత మరియు ఆశా కార్యకర్తలు వివిధ విభాగాల అధికారులు రాజకీయ నాయకులు పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త




తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు కుమ్మరి రాజు అధ్యక్షతన రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం నర్సంపేట మండల కార్యాలయం ముందు ఒక్కరోజు సమ్మె సపాయి బంధు పేరుతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోరే కుమారస్వామి హాజరై గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కారోబెర్ బిల్ కలెక్టర్ల సహకార దర్శిగానే నియమించాలని 5లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలని పిఆర్‌సిలో పంచాయతీ ఉద్యోగులకు అవకాశం కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ చేస్తున్న ధర్నాలో ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వారికి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బోల్ల పరశురాములు, మండల ఉపాధ్యక్షులు వేల్పుల రవి, దవడ పద్మ, కోశాధికారి పామనూరి రవి, కుమ్మరికంట్ల సదానందం, రాంబాబు, లత, కొమరయ్య పాల్గొన్నారు.

## కేజీ వీల్స్ నడిపిన వ్యక్తికి జరిమానా

చెన్నారావుపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త

రోడ్లపై కేజీ వీల్స్ ట్రాక్టర్‌ను నడిపిన వ్యక్తికి జరిమానా విధించినట్లు ఎంపీడీవో శ్రీవాణి తెలిపారు.మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో రోడ్లపై కేజీవీల్స్ ఇష్టారాజ్యంగా నడుపుతున్నారన్నారు.అట్టి విషయాన్ని పంచాయతీ కార్యదర్శి మమత గుర్తించడం జరిగిందన్నారు.పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ట్రాక్టర్ డ్రైవర్ను ఒనర్ను గుర్తించి వారికి రూపాయలు వెయ్యి జరిమానా విధించడం జరిగిందన్నారు.ఇంకా ఎవరైనా ఇలానే వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు.

## రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి

నల్లబెల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త



పంట రుణాల రెన్యువలలో జరిగిన తప్పిదాలపై విచారణ జరిపి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లబెల్లి సహకార సంఘంలో రైతుల పంట రుణ ఖాతాకి ఆధార్ సంఖ్యా అనుసంధానం చేయడంలో జరిగిన తప్పులని సరి చేసి పంట రుణమాఫీలో రైతులు నష్టపోకుండా రైతులకి రుణమాఫీ వర్తించేలా అధికారులు చర్యలు చేపట్టాలి.2016 నుండి ఇప్పటి వరకు పంట రుణాల రెన్యువలలో జరిగిన తప్పిదాలపై విచారణ జరిపి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోని ఆధార్ సీడింగ్‌లో ఆధార్ సంఖ్యని తప్పుగా నమోదు చేసిన సహకార సంఘం సిబ్బంది మీద విచారణ చేసి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మలోతు రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మాజీ వర్కింగ్ మాలోతు చరణ్‌సింగ్, మండల ఉపాధ్యక్షులు మలోతు మోహన్, ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య బౌసింగ్, మండల నాయకులు జిల్లా మునీందర్, కర్పూరి కటయ్య, దుంపల ఇంద్రారెడ్డి, ఆంగోతు పూల్ సింగ్, రాయ సాబ్, బత్తిని మల్లయ్య, ఎరుకలి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి

నెక్కొండ,ఆగస్టు 8, ప్రభాతవార్త



తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నెక్కొండ మండల శాఖ అధ్యక్షులు భూక్య నరేష్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎంపీడీవో కార్యాలయం ముందు పంచాయతీ ఉద్యోగ కార్మికుల ఒక్కరోజు సమ్మె సపాయి బంద్ పేరుతో నిర్వహించారు.సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య హాజరయ్యారు.అనంతరం ఎంపీడీవో దయాకర్‌కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలలో 52000 మంది కార్మికులు ఉదయం నుండి సాయంత్రం వరకు మల్టీ పర్పస్ వర్కర్ విధానం పేరుతో పనులు చేయడం జరుగుతుందన్నారు.ఈ విధానం వల్ల అనేక మంది కార్మికులు చనిపోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెలకలపల్లి వీరస్వామి, ఈదునూరి సాయిలు, ఎదునూరి మదార్ రామానుజన్, వెంకటేశ్వర్లు, బండారు రాధాకృష్ణ, ఎండి పాషా, శివరాజ్ దేవేందర్, వంగాలి శ్రీనివాస్, సతీష్, కిషోర్, రవి, రాజు, కనకం కృష్ణ, శ్రీనివాస్, యాకయ్య, ఉపేంద్ర, సూరమ్మ, సబిత, వెంకటేష్, కృష్ణ, ప్రకాష్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులపై దాడికి నిరసనగా కోర్టు విధులు బహిష్కరణ

నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త



జనగాం పోలీస్ స్టేషన్లో ఒక కేసు విషయంలో మాట్లాడటానికి వెళ్లిన అమృత రావు మరియు కవిత న్యాయవాద దంపతులపై పోలీసుల దాడిని నిరసిస్తూ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు గురువారం మరియు శుక్రవారం కోర్టు విధులు బహిష్కరిస్తూ రెడ్ రిబ్బన్‌తో నిరసన కార్యక్రమం తెలియజేస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవి తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు లంబటి శ్రీనివాస్, తండ సారంగపాణి, తొగరు నర్సింహారెడ్డి, గుళ్ల ప్రభాకర్, మోటురి రవి, కొంగరి రాజు, బోట్ల పవన్, కంసానీ అశోక్, బొడ్డుపెల్లి అజయ్, పొనుగోటి అజయ్, దాస్యం రంగనాథస్వామి, మాంకాలి ప్రభాకర్ తదితర న్యాయవాదులు పాల్గొని నిరసన తెలియజేశారు.

## మెడికల్ కళాశాలలో అవుట్సోర్సింగ్ నియమకాలు పారదర్శకంగా నియమించాలి

**-ఏబిఎస్ఎఫ్, పిడిఎస్‌యు,ఎంఎస్ఎఫ్ సంఘాల డిమాండ్**

నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త

మెడికల్ కళాశాలలో అవుట్సోర్సింగ్ నియమకాలు పారదర్శకంగా నియమించాలని ఏబిఎస్ఎఫ్, పిడిఎస్‌యు,ఎంఎస్ఎఫ్ సంఘాల డిమాండ్ చేశారు.అనంతరం విద్యార్థి నాయకులు బోట్ల నరేష్,శ్రీకాంత్,సిద్దు మాట్లాడుతూ నర్సంపేట వైద్య కళాశాలలో,జన్మదిన ఆసుపత్రిలో చేపడుతున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగ నియమకాలలో అవకతవకలు చోటు చేసుకున్నాయని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళాశాల ముందు ధర్నా,అనంతరం అప్పటి జిల్లా కలెక్టర్‌కి ఔట్సోర్సింగ్ ఉద్యోగ నియమాకాల్లో అవినీతి అక్రమాలు జరిగాయని జిల్లా కలెక్టర్‌కి వినతిప్రతం అందించగా,మళ్లీ నర్సంపేట మెడికల్ కళాశాలలో ఖాళీగా ఉన్న 180పోస్టులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాల ఎంపిక ఏజెన్సీ ద్వారా నోటిఫికేషన్ జారీ చేయడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎంతోమంది నిరుద్యోగులు వారి వారి విద్య అర్హత ప్రకారం దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే.ఉద్యోగ నియమకాలు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో డీఎస్సీ ద్వారా ఎంపిక చేసినట్లయితే ఎంతో మంది నిరుద్యోగులకు న్యాయం చేసే విధంగా ఉంటుందని అతి నియమాకాలు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో కమిటీ వేసి కమిటీ ద్వారా మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు నియామకాలు చేపడితే ఎలాంటి అవినీతి అక్రమాలు జరగకుండా వీలుంటుందని అన్నారు.ఇట్టి విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి ఔట్సోర్సింగ్ ఉద్యోగ నియమాకాలు పారదర్శకంగా ఎంపిక చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్‌ని కోరారు.



జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

# భూపాలపల్లి బీఎంఎస్ బ్రాంచి కమిటీ ఎన్నిక

## బ్రాంచి వైస్ ప్రసిడెంట్‌గా సుజేందర్

భూపాలపల్లి, ఆగష్టు08, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియా బీఎంఎస్ బ్రాంచి కమిటీ ఉపాధ్యక్షులుగా వెలబోయిన సుజేందర్‌ను ఎన్నుకున్నారు. భూపాలపల్లి పట్టణంలోని బిఎంఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంకు ఏబికేఎంఎస్ కార్యదర్శి మండా రమాకాంత్ ఎన్నికల అధికారిగా వ్యవహరించగా ఎస్‌సిఎంకేఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వై సారంగపాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర కమిటీ సభ్యులుగా పొంద్రాల మల్లయ్య, ఈర్ల సదానందం, సట్కూరి శ్రీనివాస్, బ్రాంచీ వైస్ ప్రసిడెంట్‌గా వెలబోయిన సుజేందర్, కార్యదర్శులుగా రేణుకుంట్ల మల్లేష్, రాసకట్ల నర్సింగరావు, అల్లం శ్రీనివాస్, డి రాజ్‌కుమార్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బర్ల నారాయణ, కోశాధికారిగా జి రఘుపతిరెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా ఒరం లక్ష్మణ్, పని రమేష్, శ్రావణ్‌కుమార్, ఎం దామోదర్‌రావు, బి రవికుమార్, కడారి శంకర్, కార్యాలయ కార్యదర్శిగా కటకం శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీలుగా కేటికే 1 పొట్టి శ్రీరాములు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా కే భాస్కర్, కేటికే 5



ఫిట్ సెక్రటరీగా ఎన్ రాజు, అసిస్టెంట్ సెక్రటరీగా భగవాన్ పవన్, కేటికే 6 ఫిట్ సెక్రటరీగా పునీత్‌రావు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా గట్ల రమణారెడ్డి, కేటికే 8 ఫిట్ సెక్రటరీగా అడవరాజు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా శీలం రాజు, కేటికే ఓసీపీ 02 ఫిట్ సెక్రటరీగా నాగుల రాజయ్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కేటికే ఓసీపీ 02 ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో తిరుపతి, సారా శ్రీనివాస్, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 15 మంది బీఎంఎస్‌లో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు.

## మాజీ ఉపరాష్ట్రపతిని కలిసిన కీర్తిరెడ్డి దంపతులు

భూపాలపల్లి, ఆగష్టు08, ప్రభాతవార్త



తిరుమల తిరుపతి స్వామి దర్శనంలో భాగంగా రైలు ప్రయాణం చేస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును తెలంగాణ బీజేపీ అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి, సత్యపాల్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

## కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ కౌన్సిలర్‌లు

భూపాలపల్లి, ఆగష్టు08, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మను గురువారం బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్‌లు కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో భాస్కర్‌గడ్డ డబుల్‌బెడ్ రూం ఇండ్లను పూర్తి స్థాయిలో విచారణ జరిపి అర్హత కలిగిన లబ్ధిదారులను 393 మందిని ఎంపిక చేయటం జరిగిందన్నారు. ప్రస్తుత ఎంఎల్ఏ కాంగ్రేస్ పార్టీ నాయకులచే ఎలాంటి ఎంక్వయిరీ చేయకుండా 416 మంది జాబితాను పంపించటం జరిగిందన్నారు. గతంలో పారదర్శకంగా విచారణ చేపట్టిన అనంతరం గత కలెక్టర్‌కు జాబితాను అందజేసినందున అట్టి జాబితా ప్రకారం లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. కలెక్టర్‌ను కలసి వారిలో నూనే రాజు, మంగళపల్లి తిరుపతి, ముంజంపల్లి మరళీధర్, బధ్ది సమ్మయ్య, సెగ్గెం సిద్దు, మేకల మల్లేష్, కరాటే శ్రీనివాస్, ఆకుదారి రాయమల్లు ఉన్నారు.

## బదిలీ అధికారికి టీబీజీకేఎస్ సన్మానం

భూపాలపల్లి, ఆగష్టు08, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారాం బదిలీపై జైపూర్‌కు వెళుతున్న సందర్భంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం బ్రాంచి వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేశారు. సెంట్రల్ వైస్ ప్రసిడెంట్ నల్లవెల్లి సదానందం, నాయకులు దేవరకొండ మధు, బానసపల్లి కుమారస్వామి, నరేష్, సురేష్, నరేందర్, చంద్రమూర్తి, రాజేందర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అధికారికి ఆత్మీయ సన్మానం

భూపాలపల్లి, ఆగష్టు08, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా సింగరేణి డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం బదిలీపై శ్రీరాంపూర్ ఏరియాకు వెళుతున్న సందర్భంగా గురువారం జీఎం కార్యాలయం సిబ్బంది ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా బదిలీ అధికారి తుకారాంకు శాలువా కప్పి సన్మానం చేయటం జరిగింది. ఈకార్యక్రమంలో డివైపీఎం జి రాజు, క్రాంతికుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావన్, సాయికృష్ణ, సందీప్, ఉద్యోగులు డి సంజీవరావు, యు రవి, యాదగిరి, పి శ్రీనివాస్, ప్రతిభ, రాజ్యలక్ష్మి, ఉత్తమ్‌కుమార్ మల్లిక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ కాస్ట్ పేలుళ్ల ఉధృతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

భూపాలపల్లి రూరల్, ఆగష్టు 8, ప్రభాతవార్త



సింగరేణి ఓపెన్ క్యాస్ట్ సూపర్ తలగనిలో జరుగుతున్న బాంబు పేలుళ్ల వల్ల తమ ఇల్లు ధ్వంసం అవుతున్నాయని తమ గ్రామాన్ని తరలించాలని గ్రామస్తులు కలెక్టర్కు విన్నవించగా గురువారం గుర్రంపేట ఎస్సీ కాలనీలో జిల్లా కలెక్టర్ నేరుగా పర్యటించారు. సింగరేణి అధికారులతో కలిసి ఓపెన్‌కాస్ట్ పేలుల్ల ఉధ్రితిని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కలెక్టర్ రాక సందర్భంగా తక్కువ మోతాదులో బాంబులు పేల్చారని తెలుపగా మరో రోజు ఆకస్మిక తనిఖీ చేస్తామని పేలుల ఉధ్రితి తనిఖీ చేసి గ్రామస్తులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ గుర్రంపేట వాసులకు హామీ ఇచ్చారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు డిపిఓ నారాయణరావు తాసిల్దార్ శ్రీనివాసులు సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీవో నంబర్ 17ను తక్షణమే రద్దు చేయాలి

కురవి, ఆగష్టు8, ప్రభాతవార్త



జీవో నెంబర్ 17ను తక్షణమే రద్దు చేయాలని వికలాంగుల హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ ఖాజా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని మోద్గులగూడెం గ్రామంలో ఉమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాల వల్ల 2016లో నూతన చట్టాలు వచ్చాయని చట్టాలను అమలుచేయకుండా ప్రభుత్వాలు అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయన్నారు. సర్టిఫికెట్లు ఉన్నా, అర్హత ఉన్నా పెన్షన్లు రావడం లేదని గతంలో మూగ,చెవిటి వారికి 40శాతం ఉన్నా పెన్షన్ వచ్చేదని ఇప్పుడు దానిని 51శాతానికి పెంచడం వలన దివ్యాంగులు పెన్షన్‌కు దూరమవుతున్నారన్నారు. వికలాంగులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మోహన్, రాజేందర్, మహేష్, ఉమేష్, ఎల్లయ్య, గుర్వయ్య, వెంకన్న పాల్గొన్నారు.

## ఉద్యానవన తోటలను పరిశీలించిన అధికారులు

చిట్యాల, ఆగష్టు 8, ప్రభాతవార్త

మండలంలోని ముచ్చినపర్తి, జూకల్, చల్లగరిగా గ్రామాలలో రైతులు సాగుచేసిన ఉద్యానవన తోటలను డిఆర్‌డిఓ నరేష్, అడిషనల్ డిఆర్డిఓ సుమతిలు పర్యటించి పరిశీలించారు. రైతులకు అత్యధిక లాభాలు వచ్చే పంటలను సాగు చేయాలని, ఇందుకోసం ఉద్యానవన శాఖ రైతులను ప్రోత్సహించడం జరుగుతుందని పేర్కొన్నారు. వారి వెంట ఎంపీడీవో జయశ్రీ, ఎస్‌బిఎం వెంకటేష్, ఏపీవో అలీమ్ పాషా, రైతులు పాల్గొన్నారు. అలాగే తిరుమలపురం గ్రామంలో జరిగిన పచ్చదనం-స్వచ్ఛదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.

## హర్‌ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి

భూపాలపల్లి, ఆగష్టు08, ప్రభాతవార్త



బీజేపి అధిష్ఠానం పిలుపు మేరకు హర్‌ఘర్ తిరంగ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఏడునూతల నిశిధర్‌రెడ్డి కోరారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 10 నుండి 15 వరకు హర్‌ఘర్ తిరంగ కార్యక్రమంను చేపట్టాలని కోరారు. ఇందులో భాగంగా ఈనెల 10, 11న స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలకు, స్మారక చిహ్నాల చుట్టూ పరిశుభ్రత నిర్వహించాలని, చిహ్నాలు, విగ్రహాల చుట్టూ పుష్పగుచ్చాలు ఉంచి పుష్పాంజలి ఘటించాలని సూచించారు. ఈనెల 11 నుండి 13 వరకు అసెంబ్లీ, మున్సిపాలిటీ, మండల కేంద్రాల్లో యువమోర్చా ఆధ్వర్యంలో తిరంగ యాత్ర నిర్వహించాలని, ఈనెల 12న జిల్లా కేంద్రంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్కూటీ ర్యాలీ చేపట్టాలన్నారు. ఆగష్టు 13 నుండి 15 వరకు దేశ ప్రజలతో పాటు ప్రతి కార్యకర్త ప్రతి ఇల్లు, భవనంను సందర్శించి హర్‌ఘర్ తిరంగలో భాగస్వాములు అయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగపూరి రాజమౌళి, వెన్నంపల్లి పాపయ్య, కన్నం యుగేందర్, పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్‌రావు, నాయకులు మోర రవీందర్‌రెడ్డి, మోహన్‌రావు, బట్టు రవి, జన్ను మొగిలి పాల్గొన్నారు.

## బదిలీ అధికారికి సన్మానం

భూపాలపల్లి, ఆగష్టు08, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియా సింగరేణి డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం బదిలీపై శ్రీరాంపూర్ ఏరియాకు వెళుతున్న సందర్భంగా గురువారం సింగరేణి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా బదిలీ అధికారి తుకారాంకు బ్రాంచి కార్యదర్శి మండల శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ డి సంజీవరావులు శాలువా కప్పి సన్మానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రయ్య, ప్రతిభ, శ్రావన్, యు రవి, పర్స శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పంట మార్పిడి వలన అధిక లాభాలు

-జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు

మహబూబాబాద్,ఆగస్టు8,ప్రభాతవార్త

పంట మార్పిడి వలన అధిక లాభాలు పొందవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు అన్నారు. గురువారం జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జినుగు మరియన్నతో కలసి డోర్నకల్ మండలంలోని పలు గ్రామాల్లో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటల సాగును నమోదు చేయాలన్నారు. పంట మార్పిడి చేయడం వల్ల



అధిక లాభాలు పొందవచ్చన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఆయిల్‌ఫామ్, కూరగాయలు, ఉద్యాన పంటలు, గ్రాగన్‌ఫ్రూట్, నేరేడు, పనస, మునగ, కరివేపాకు, మల్బరి, వెదురు, ఆకు కూరలు తదితర పంటలు సాగు చేయాలన్నారు. రైతులు మెలైన యాజ మాన్య పద్ధతులతో సేంద్రియ పంట విధానాన్ని అవలం భించాలని అన్నారు. వారి వెంట అధికారులు కర్ణ, అవినాష్, చరణ్, రైతులు ఉన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## మాజీ ఎమ్మెల్యేకు సత్కారం

కురవి,ఆగస్టు8,ప్రభాతవార్త



ఇటీవల విడుదలైన నూతన గ్రామపంచాయతీల్లో మండలంలోని బాల్యతండాను గ్రామపంచాయతీగా ఏర్పడినందున మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను గురువారం వారి స్వగృహంలో శాలువాలతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, కురవి సొసైటి చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, మల్లెపాక మధు, జాటోతు కొండయ్య, జక్కుల సందీప్, రాందాస్, వెంకట్, చంద్రశేఖర్, కూన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

-పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రవి

మరిపెడ,ఆగస్టు8,ప్రభాతవార్త



కాలానుగుణంగా వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రవి అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని మాకులతండాలో ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. డెంగ్యూ కేసులు నమోదైన చోట ఇంటెన్సివ్ క్లీనింగ్, యాంటి లార్వా, ఫాగింగ్ కార్యకలాపాలు నిర్వహించారు. ప్రభుత్వ ఖాళీ ప్రదేశాల్లో చెత్తాచెదారాన్ని తొలగించి రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చారు. అదేవిధంగా ప్రజలపై దాడి చేసే కుక్కలను గుర్తించి పశుసంవర్ధకశాఖకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని మనం ఉండే ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. భోజనం చేసే ముందు కాళ్లు, చేతులు శుభ్రం చేసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తీసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణ, సుదర్శన్, ఏఎన్ఎం సరళ, శ్రీదేవి, అంగన్వాడి టీచర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి నుండి బయటకు వెళ్లొద్దు

-ఎంపిడివో విజయ

మరిపెడ,ఆగస్టు8,ప్రభాతవార్త



గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వృద్దులు, పిల్లలు, ప్రజలు ఇంటి నుండి బయటకు వెళ్లొద్దని ఎంపిడివో విజయ అన్నారు. గురువారం మండలంలోని తానంచెర్ల శివారు ఆకేరువాగు ఉదృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసరమైతే తప్పా ఇంటి నుండి బయటకు వెళ్లొద్దన్నారు. వాగులు, వంకలు, చెరువులు, కుంటలు పొంగిపొర్లు తున్నందున వాటిని దాటేందుకు అత్యుత్సాహం చూపి ప్రాణాల మీదకు తెచ్చుకొవద్దన్నారు. వారి వెంట ఎంపివో సోంలాల్, మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## కోర్టు వాయిదాలకు హాజరుకాని ముగ్గురు జైలుకు

మరిపెడ,ఆగస్టు8,ప్రభాతవార్త



సకాలంలో కోర్టు వాయిదాలకు హాజరుకాని ముగ్గురు నిందితులను జైలుకు పంపినట్లు గురువారం ఎస్సై తాహెర్‌బాబా తెలిపారు. మండలంలోని సీతరాంపురంకు చెందిన మాచర్ల లింగయ్య, ఎల్లంపేటకు చెందిన కోటపటి ఉపేందర్, సోమ్లతండాకు చెందిన భూక్య సురేష్‌లకు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ కాగా తొర్రూరు సివిల్ జడ్జి మట్ట సరిత ముందు హాజరు పరిచి వారి ఆదేశాల మేరకు జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు. ఎస్సై వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుపై అఘాయిత్యం

-వైద్య వృత్తికి మచ్చ తెచ్చిన వైద్యుడు గోపి

-చర్యలు తీసుకుంటామన్న సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రావు

మహబూబాబాద్,ఆగస్టు8,ప్రభాతవార్త




వైద్యులను దేవుళ్లుగా భావిస్తుండగా ఒ నీచపు వైద్యుడు స్టాఫ్ నర్సుపై అఘాయిత్యానికి పాల్పడిన సంఘటన బుధవారం రాత్రి మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. జిల్లా ఆసుపత్రిలో రాత్రి విధులు నిర్వర్తిస్తున్న గోపి అనే వైద్యుడు అదే సమయంలో రాత్రి విధుల్లో ఉన్న స్టాఫ్ నర్సుపై అఘాయిత్యానికి పాల్పడ్డాడని బాధిత మహిళ స్టాఫ్ నర్సు గురువారం ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావుకు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ బాధితురాలి పిర్యాదు మేరకు ఇప్పటికే డైరెక్టర్ ఆఫ్ మెడికల్ వారికి పిర్యాదు చేశామని అదేవిధంగా జిల్లా కలెక్టర్, ఎస్పిలకు కూడా పిర్యాదు చేసినట్లు తెలిపారు. అంతేగాకుండా ఈ విషయంపై కమిటీ వేసి పూర్తి విచారణ చేపట్టి బాధితునిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆర్.ఎం జగదీశ్వర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ వెంకట్‌లు ఉన్నారు.

## సేవాలాల్ సేన జిల్లా సదస్సు కరపత్రాల ఆవిష్కరణ

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు8,ప్రభాతవార్త



సేవాలాల్‌సేన ఈ నెల 18న తలపెట్టిన ఛలో మానుకోట కరపత్రాలను గురువారం సంఘం రాష్ట్ర కోకన్వీనర్ వెంకన్ననాయక్ స్థానిక నూతన కూరగాయాల మార్కెట్ ఆవరణలో సంబందిత కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 18న పెరాల లక్ష్మికట్టయ్య ఫంక్షన్ హాల్లో సేవాలాల్ సేన జిల్లా సదస్సు ఉంటుందని ఈ సదస్సుకు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ్‌నాయక్ హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా ఈ సదస్సులో జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. గిరిజన సంఘాలు, అనుబంధ సంఘాలు, మేధావులు, ఉద్యోగులు, విద్యార్థి సంఘాలు అధిక సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందులాల్‌నాయక్, రాంబాబునాయక్, సురేష్‌నాయక్, బాలునాయక్, నరేందర్‌నాయక్, స్రవంతిమోహన్‌నాయక్, పూజబాయి, సుమన్, శ్రీను, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌శాఖలో బదిలీలు అనివార్యం

-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

మహబూబాబాద్,ఆగస్టు8,ప్రభాతవార్త



పోలీస్ శాఖలో బదిలీలు అనివార్యమని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. తొర్రూరు సిఐగా సంజీవ, ఎస్సైగా జగదీష్‌లు విధులు నిర్వహించి బదిలీపై ఖమ్మం కమిషనరేట్‌లోని కుసమంచి వెళ్తున్న వారని గురువారం జిల్లా ఎస్పి మెమోంటోలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పి చెన్నయ్య, డిఎస్పి తిరుపతిరావులు ఉన్నారు.

## ఇంటర్మీడియెట్ అధికారిని కలసిన అతిధి అద్యాపకుల సంఘం

మహబూబాబాద్,ఆగస్టు8,ప్రభాతవార్త



ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు బదిలీపై వచ్చిన సినియర్ ప్రిన్సిపల్ సిహెచ్ మదర్‌గౌడ్‌ను గురువారం అతిధి అద్యాపకుల సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి బొకేలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గడ్డం రాజశేఖర్, సుదాకర్, గోవిందు, సృజన, సాహితి శ్రీనివాస్, ప్రేమ్‌శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

కురవి,ఆగస్టు8,ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2024-25 సంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని పాఠశాల ప్రధానోపాద్యాయులు ఎం.డి వాహిద్ గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఆసక్తిగల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు ఓపెన్ స్కూల్ అడిషనల్ కోఆర్డినేటర్ పగడాల లక్ష్మయ్య ఫొన్ నెం.9010451659ను సంప్రదించాలన్నారు.

## భూ పోరాటంలో సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి పాత్ర అమోఘమైంది

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు8,ప్రభాతవార్త



భూమి, భుక్తి, విముక్తి కొరకు సాగుతున్న పోరాటంలో సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి పాత్ర అమోఘమైందని పార్టీ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ అన్నారు. గురువారం సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి యతేంద్రకుమార్ వర్గానికి చెందిన ఎస్.కె బాబన్న, బానోత్ దేవెందర్‌లు సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి పెద్దచంద్రన్న వర్గం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆరెల్లి కృష్ణ మాట్లాడుతూ దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా ప్రజల తరుపున పోరాడిన పార్టీ సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి అన్నారు. ఈ సమాజంలో ప్రజల కోసం గత 50ఏళ్ళకు పైగా ప్రాణాలకు తెగించి పోరాడుతున్న కమ్యూనిస్టు విప్లవకారులు ఒకే పార్టీగా ఐక్యం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె మధార్, నాయకులు ఉపేందర్, షర్ఫుద్దిన్, వెంకన్న, లింగయ్య, సరిత, ఐలయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ సెంటర్‌లో ఎస్ఎఫ్ఐ నాయకుల వినూత్న నిరసన

**-సమస్యను పరిష్కరించాలని డిమాండ్**

కురవి,ఆగస్టు8,ప్రభాతవార్త




మండలకేంద్రంలోని స్థానిక బస్టాండ్‌లో నిలిచిపోయిన నీటిలో గురువారం నాట్లు వేసి ఎస్ఎఫ్ఐ నాయకులు వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కో కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ మండలకేంద్రంలో బస్టాండ్ ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నా బస్టాండ్‌లో ఫ్లోరింగ్ లేక ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నచిన్న వర్షాలకే బస్టాండ్ ఆవరణం మొత్తం బురదమయంగా మారుతుందన్నారు. అదేవిధంగా గుడిసెంటర్‌లో బస్సులు ఆపడం వలన ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. బస్టాండ్‌లో కనీసన మౌలిక సౌకర్యాలైన మరుగుదొడ్లు, లైట్లు, నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యపై పలుమార్లు సంబందిత అధికారులకు విన్నవించినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని బస్టాండ్‌లో సిసిరోడ్డు, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ సమస్యను పరిష్కరించని యెడల సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు కొలిపాక వీరేందర్, మురళి, నాయకులు మున్నా, మహేష్, ఉజ్వల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులకు శిక్షణ అందించాలి

మరిపెడ,ఆగస్టు8,ప్రభాతవార్త

గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపి, పిఎంపిలకు ప్రభుత్వం శిక్షణ ఇచ్చి గుర్తింపు పత్రాలు అందజేయాలని సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపి, పిఎంపిలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎన్నో సంవత్సరాల నుండి ప్రాథమిక చికిత్స అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను అమలు చేయాలన్నారు. ఒకరిద్దరి వల్ల మొత్తం ఆర్ఎంపిల వ్యవస్థకే చెట్టపెరు వస్తుందన్నారు. స్థాయికి మంచి వైద్యం చేయకుండా జిల్లా ఆసుపత్రులకు పంపించాలన్నారు. గ్రామీణ వైద్యులకు సిపిఐ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.డి రషీద్, యాకన్న, దయాకర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంక్ నిర్మాణాన్ని ఆపాలి

తొర్రూరు,ఆగస్టు 08,ప్రభాతవార్త



తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక యతి రాజారావు పార్కులో వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని నిలిపివేయాలని వాకర్స్ అసోసియేషన్,స్థానిక ప్రజలు,క్రీడాకారులు, యువకులు కోరారు.గురువారం కర్ర అశోక్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ప్రతిరోజు పట్టణ కేంద్రానికి చెందిన ప్రజలు వాకింగ్ చేయడానికి అధిక సంఖ్యలో రావడం జరుగుతుందని అదేవిధంగా పార్కులో ప్రభుత్వ,ప్రైవేటు సభలను, దసరాకు సంబంధించిన ఉత్సవాలను,స్టేట్ టోర్నమెంట్స్ లాంటివి నిర్వహించడం జరుగుచున్నది ఇలాంటి పార్కులో మున్సిపల్ శాఖ అధికారులు,పాలకవర్గం అమృత్ పథకం కింద వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను చేపట్టడం ఎంతవరకు సమంజసమని అన్నారు.తొర్రూరు పట్టణ కేంద్రంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు పార్కు స్థలం ఒక్కటే ఉన్నది కావున అలాంటి పార్కులో ఈ నిర్మాణ పనులను వెంటనే ఆపాలని అధికారులను,స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని,ఝాన్సీ రెడ్డిలను కోరారు.ట్యాంక్ నిర్మాణ పనులు చేపట్టడం వలన ఆడుకునేందుకు ఆటస్థలం ఇబ్బందిగా మారుతుందని వెంటనే అధికారులు పనులను ఆపాలని లేని ఎడల పెద్ద ఎత్తున వాకర్స్ అసోసియేషన్,క్రీడాకారులు స్థానిక ప్రజల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని అన్నారు.అనంతరం ట్యాంక్ నిర్మాణాన్ని నిలిపివేయాలని స్థానిక మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. న్యాయవాదులు మహేష్, రఘురాంరెడ్డి, హరి, సంతోష్,ప్రవీణ్,యాకూబ్‌రెడ్డి,యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల సమస్యలను తీర్చాలి

ఇనుగుర్తి,ఆగష్టు 8, ప్రభాతవార్త



ప్రభుత్వాలు మారినా జిపి కార్మికుల తలరాతలు మాత్రం మారడం లేదని,జిపి కార్మికుల సమస్యలను తీర్చాలని కోరుతూ గురువారం స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేసి,కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినట్లు జిపి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు బొళ్ళ రాములు,మండల కార్యదర్శి జల్లు జయరాజు అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల్లో ఒక్కటైన కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని,జిఓ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని,విధి నిర్వాహణలో మరణించిన సిబ్బందికి రూ.10లక్షలను కాంగ్రేస్ ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందచేసి నట్లు తెలిపారు. ఎల్లయ్య, యాకలక్ష్మి, ఉమ, దుర్గయ్య, ఎల్లయ్య ,బిక్షం, పార్వతమ్మ,సుగుణ,యాకమ్మ,దేవేంద్ర,సోమక్క పాల్గొన్నారు.

## డల్లాస్‌లో సిఎంను కలసిన వల్లూరి

చిన్నగూడూరు,ఆగస్టు8,ప్రభాతవార్త

అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పామాయిల్ రైతు, ఆయిల్‌ఫామ్ తెలంగాణ రాష్ట్ర అడ్వైజరి కమిటీ సభ్యుడు వల్లూరి కృష్ణారెడ్డి కలిశారు. రైతు రుణమాఫీ చేయడం అభినందనీయం అన్నారు. 12డిసెంబర్ 2018కంటే ముందు రైతులు రుణాలు తీసుకొని రెన్యూవల్ చేయించుకున్న రైతులకు కూడా ఇది వర్తింపజేయాలని తద్వారా అనేకమంది రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని ముఖ్యమంత్రిని కోరారు. ఈ అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని అభ్యర్థించాడు. అనంతరం సంబందిత వినతిపత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వల్లూరి కృష్ణారెడ్డి అందజేశారు.



# తొర్రూరు వార్త

## ఆరోగ్యవంతమైన సమాజానికి తల్లిపాలు దోహదం

తొర్రూరు,ఆగస్టు 08,ప్రభాతవార్త



ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు దోహదపడతాయని అమర్‌సింగ్ తండా మాజీ సర్పంచ్ హాపావత్ సురేష్ అన్నారు.తల్లి పాల వారోత్సవాల ముగింపు సందర్భంగా గరువారం మండలంలోని అమర్‌సింగ్ తండాలోని అంగన్వాడీ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ శిశువు పుట్టిన దగ్గర నుంచి రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు పట్టించాలన్నారు.తల్లిపాలు బిడ్డ మానసిక,శారీరకంగా ఎదుగులకు ఉపయోగపడతాయన్నారు.చాలా మంది తల్లులు పిల్లాలకు తేనె,నీళ్ల వంటివి పడుతుంటారని,అలా చేయడం వల్ల బిడ్డ అనారోగ్యానికి గురవుతారన్నారు.రెండేళ్ల నుంచి బిడ్డకు అనుబంధ పోషకాహారాన్ని అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జే.కమలాదేవి,వి భారతి,విజయ,పంచాయతీ కార్యదర్శి జ్యోతి,పాఠశాల ఉపాధ్యాయులు కీర్తన,త్రివేణి,ఉమాదేవి,ఏఎన్ఎం స్వరూప, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం గ్రామశాఖ ఎన్నిక ఏకగ్రీవం

నెల్లికుదురు, ఆగష్టు 8, ప్రభాతవార్త



మండలంలోని రామన్నగూడెం వడ్డెరసంఘం గ్రామశాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వడ్డెరసంఘం మండల అధ్యక్షులు సూర సందీఫ్ తెలిపారు.గురువారం విలేకరులతో మాట్లాడుతూ....మండలంలోని వివిధ గ్రామాల్లో నివసిస్తున్న వడ్డెరల సంఘాలను అయా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న క్రమంలో రామన్నగూడెం గ్రామంలో వేసిన వడ్డెరసంఘం గ్రామశాఖ అధ్యక్షునిగా సూర ఎల్లయ్య,ఉపాధ్యక్షునిగా వల్లెపు యాకయ్య, కుల జవాన్‌గా ఇరుగుదిండ్ల రాములు,కుంచం బిక్షం,సదిరే పెద్దమనిషిగా కుంచం రాములును ఏకగ్రీవంగా నియమించినట్లు తెలిపారు.

## ప్రకృతికి చెట్లే ప్రాణవాయువు

ఇనుగుర్తి, ఆగష్టు 8, ప్రభాతవార్త

ప్రకృతికి చెట్లే ప్రాణవాయువని,మానవుని మనుగడకు చెట్లే ముఖ్యమైనందున ప్రతి ఒక్కరు చెట్లను నాటటంతోపాటు రక్షించడం బాద్యతగా తీసుకోవాలని ఫారెస్టు తొర్రూరు రెంజీ ఎఫ్అర్ఓ రేణుక అన్నారు. గురువారం అటవీశాఖ ఆధ్వర్యంలో పచ్చదనం.. స్వచ్ఛత కార్యక్రమంలో బాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ రామారావు, సమ్మయ్య, ఎఫ్‌బిఓ జనార్దన్, యాదగిరి, యాకుబ్, ప్రత్యూష, ఎచ్ఎం రూపారాణి, ఉపాద్యాయులు యాకన్న, నారాయణ, విద్యార్దిని, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి రవాణా చేస్తున్న ముఠా అరెస్ట్

## రెండు కిలోల గంజాయి స్వాధీనం
## వెల్లడించిన భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు



*భూపాలపల్లి, ఆగస్టు08, ప్రభాతవార్త*

గంజాయి రవాణా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసి వారి నుండి రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు తెలిపారు. భూపాలపల్లి ఉప మండల పోలీస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం ఉదయం 8 గంటలకు గంజాయి రవాణా గురించి నమ్మదగిన సమాచారం మేరకు భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు సూచన మేరకు చిట్యాల సీఐ మల్లేష్ గారి పర్యవేక్షణలో గణపురం ఎస్ఐ అశోక్ తన సిబ్బందితో కలసి గొల్లపల్లి క్రాస్ రోడ్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఆరుగురు వ్యక్తులు అనుమానస్పదంగా ఒకరు బైక్‌పై, మరో ఐదుగురు ఆటోలో కనబడగా తనిఖీ చేయటం జరిగిందన్నారు. ఆటోలో వెతకగా ఒక ప్లాస్టిక్ కవర్ కట్టి కనబడగా వారిని కస్టడిలోకి తీసుకోని విచారించగా బ్యాగులో రెండు కిలోల గంజాయి ఉన్నట్లు గు ర్తిం చావ న్నారు. వారిని విచా రిం చగా వీరు సం పాదించే డబ్బుతో జల్సాలకు స రిపోకపోవటంతో గత కొద్ది రోజులుగా భద్రాచలం పరిసర ప్రాంతాల నుండి గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర గంజాయిని తక్కువ ధరకు కొనుక్కోని అట్టి గంజాయిని భూపాలపల్లి, గణపురం పరిసరప్రాంతాల్లో అలవాటు ఉన్న వారికి ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు ఒప్పుకోవటం జరిగిందన్నారు. వచ్చిన డబ్బుతో జల్సాలకు వినియోగిస్తామవని వెల్లడించారన్నారు. ఆటోను, బైక్‌ను సీజ్ చేసి గంజాయిని స్వాధీనం చేసుకోగా జనగం ప్రేమ్‌తేజ్, లావుడ్య సిద్దు, కీసర సంతోష్, కొండగొర్ల రంజిత్, మేకల అరుణ్, కడారి సాయికుమార్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ సంపత్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి నియంత్రణకు ప్రజలు సహకరించాలని, పూర్తి స్థాయిలో నియంత్రణ కోసం పోలీస్‌శాఖ కష్టపడుతుందని, గంజాయి విషయంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. గంజాయికి సంబందించిన వివరాలు పోలీసులకు చేరవేస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, ఏ సమాచారం ఉన్నా 100కు డయల్ చేయాలని కోరారు. ఈ గంజాయి పట్టివేతలో ఉత్తమ విధులు నిర్వహించిన చిట్యాల సీఐ డి మల్లేష్, గణపురం ఎస్ఐ అశోక్, సిబ్బంది రాజు, నేతాజి, శ్రీనివాసులు, యాకేష్‌లను డీఎస్పీ సంపత్‌రావు అభినందించారు.

# కాటారంలో గంజాయి ముఠా అరెస్ట్

## 1.8కేజీల నిషేధిత గంజాయి స్వాధీనం
## ఎనిమిది మందిపై కేసు నమోదు

*కాటారం, ఆగస్టు 8, ప్రభాతవార్త*



నిషేదిత గంజాయి రవాణకు పాల్పడుతున్న ముఠాను కాటారం పోలీసులు అరెస్ట్ చేశారు. కాటారం పోలీస్ స్టేషన్‌లో ఇంచార్జ్ సీఐ రామచందర్ రావు గురువారం వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం..కాటారం పోలీస్ వారికి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు కొందరు వ్యక్తులు అక్రమంగా నిషేదిత గంజాయి రవాణా చేస్తున్నట్లు సమాచారం రాగా కాటారం ఎస్సై మ్యాక అభినవ్ సిబ్బందితో కాటారం మండలంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు సమీపంలో ఆదివారంపేట మూల దగ్గర ఉదయం 5:30 గంటలకు మాటు వేసివుండగా క్రింద తెలిపిన నేరస్తులు దుర్గం నందకిషోర్ కాటారం అనే వ్యక్తి, బగజంప్పుల విష్ణు బయ్యారం, పెద్ది నిఖిల్ రాజ్ కొత్తపల్లి, కడారి కార్తీక్ కాటారం,మారుపాక రిశ్వంత్ కాటారం, మెరిజాల రోహిత్ కాటారం, జక్కు రాజేష్ ఎర్రగుంటపల్లి అనే వ్యక్తులు దుర్గం నందకిషోర్ తన వెంట తెచ్చిన నిషేదిత గంజాయి ఇస్తుండగా కాటారం పోలీస్ వారు చాకచక్యంగా పట్టుకున్నారు. వారి దగ్గర నుండి 1.8 కేజీల నిషేదిత గంజాయి పోలీస్ వారు స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి నిషేదిత గంజాయిని లావుడ్య సిద్దు భూపాలపల్లి అనే వ్యక్తి దగ్గర రూ. 36,000/- ఇచ్చి 1.8 కేజీల గంజాయి తీసుకున్నట్లు దుర్గం నందకిషోర్ విచారణలో ఒప్పుకున్నట్లు వెల్లడించారు. అనంతరం పైన తెలిపిన వారిని పోలీస్ వారు కస్టడీలోకి తీసుకొని చట్ట ప్రకారం వారిపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించడం జరుగుతుందని సీఐ రామచందర్ రావు తెలిపారు. కార్యక్రమంలో కాటారం ఎస్సై అభినవ్ మరియు కానిస్టేబుల్స్ లక్ష్మిరాజం, హరికుమార్, జంపన, సాంబశివరావు,లవన్, నరేష్, హోంగార్డు తిరుపతి పాల్గొన్నారు. యువత గంజాయి విక్రయాలు, రవాణా లాంటి వాటికి పాల్పడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఇంచార్జీ సీఐ రాంచందర్ రావు, ఎస్సై మ్యాక అభివన్ తెలిపారు. యువత గంజాయికి దూరంగా వుండాలని,తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని సూచించారు. యువత గొడవల జోలికి వెళ్లి అనవసరంగా కేసుల పాలై జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. శాంతి భద్రతలకు విఘతం కలిగేలా వ్యవహారిస్తే కేసులతో పాటు రౌడీ షీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.



# అక్రమ భూ కబ్జాదారులపై కేసు నమోదు

*హసన్ పర్తి, ఆగస్టు 8, ప్రభాతవార్త:*

ఫోర్జరీ సంతకాలతో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి, అక్రమంగా భూమిని కబ్జా చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి గురువారం రిమాండ్‌కు పంపినట్లు హసన్ పర్తి సిఐ సురేష్ తెలిపాడు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండకు చెందిన ఎర్రబోయిన లక్ష్మయ్య ఎల్లాపూర్ గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 75/సీ/1లో నాలుగు ఎకరాల 27 గుంటల భూమిని కొనుగోలు చేస్తున్నాడు. డాక్యుమెంట్ నెంబర్ 19572/2022. అయిఏత హనుమకొండకు చెందిన మండల ఆదిరెడ్డి, కాసర్ల దేవేందర్ రెడ్డి, చిలువూరు సురేందర్ అనే వ్యక్తులు ఫోర్చార్య సంతకాల ద్వారా తప్పుడు కాగితాలను సృష్టించి లక్ష్మయ్య భూమిని కబ్జా చేసినట్లు ఆయన తెలిపారు. లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు సదర వ్యక్తులపై ఫోర్జరీ కేసు నమోదు చేసి గురువారం రిమాండ్‌కు పంపినట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ సురేష్ మాట్లాడుతూ.. ఎవరైనా తప్పుడు కాగితాలు సృష్టించి ఫోర్జరీ సంతకాలతో భూములను కబ్జా చేసినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# ఝాన్సీరాజేందర్‌రెడ్డి వివాహ వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్‌నాయకులు

*రాయపర్తి ఆగస్టు 8 ప్రభాతవార్త :*

స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండలకేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయ ఆవరణలో నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలను గురువారం పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉద్యోగాల కోసం ఖండాలు దాటిన దంపతులు జన్మనిచ్చిన గడ్డ రుణం తీర్చుకోవడానికి హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దశాబ్దాలుగా విద్య, వైద్యం సామాజిక అంశాలుగా ఎన్నో సమాజ సేవలు చేస్తున్నారని, తమ సేవలను నియోజకవర్గం మొత్తం విస్తరించడానికే రాజకీయాలకు వచ్చారని, మహిళా సాధికారతకు ఝాన్సీరెడ్డి చక్కటి నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు హమ్యానాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, మండల ముఖ్యనాయకులు అనుబంధ సంఘాల నాయకులు, యూత్‌నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# 89టన్నుల బెల్లం, 1.5పటిక ధ్వంసం

*మహబూబాబాద్,ఆగస్టు8,ప్రభాతవార్త*



వరంగల్ ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ జి.అంజన్‌రావు ఆదేశాల మేరకు మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధి, గూడూరు ఎక్సైజ్ స్టేషన్, టౌన్‌పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్‌స్టేషన్, కేసముద్రం, కురవి, గార్ల, బయ్యారం, డోర్నకల్ పోలీస్‌స్టేషన్‌లలో వివిధ కేసుల్లో పట్టుబడిన నల్లబెల్లం, పటికను గురువారం స్థానిక మున్నేరువాగులో పడేసి ధ్వంసం చేసినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి బి.కిరణ్, డిఎస్పి తిరుపతిరావులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్వంసం చేసిన నల్లబెల్లం 89టన్నులు ఉంటుందని, పటిక 1.5ఉంటుందని తెలిపారు. వారి వెంట ఎక్సైజ్ సిఐ చిరంజీవి, రూరల్ ఎస్సై దీపిక, ఎస్సై గోపి, ఎక్సైజ్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# గాయపడిన వ్యక్తికి సాయం

*కేసముద్రం, ఆగస్టు 8, ప్రభాతవార్త*



మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మంద మహేష్ ఇటీవల ప్రమాద వశాత్తు కింద పడి తీవ్రంగా గాయపడగా విషయం తెలుసుకున్న కేసముద్రం మిత్ర బిల్డింగ్ పెయింటర్స్ గురువారం అయనను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కొంత ఆర్థికసహాయాన్ని, బియ్యాన్ని ఆయన కుటుంబానికి అందజేసారు. కార్యక్రమంలో ఏలియా, భాస్కర్, కుమార్, యాకస్వామి, నాగేష్, చోటు, నరేష్, సురేష్, సంజు పాల్గొన్నారు.

# భార్య కు గుడి కట్టిన భర్త రమేష్

*కొత్తగూడ ఆగస్టు 8 ప్రభాతవార్త*



మండలంలోని ఓటాయి గ్రామానికి చెందిన కుడికాల రమేష్ భార్య సరస్తతి మృతి చెందగా ఆమె జ్ఞాపకార్థం భర్త ఇద్దరు కుమారులు ప్రశాంత్,రోహిత్ కలిసి వారి పొలం వద్ద సరస్వతి విగ్రహాన్నికి గుడి కట్టారు.బుధవారం విగ్రహావిష్కరణ చేసి అన్నదాన కార్యక్రమం చేయడంతో ప్రజలు విగ్రహాని చూడడానికి వెళ్లారు.

# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

*మరిపెడ, ఆగస్టు 8, ప్రభాతవార్త*



మండలంలోని ఎల్లంపేట శివారు రెస్టారెంట్ వద్ద జాతీయ రహదారిపై ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఎల్లంపేట శివారు రెస్టారెంట్ సమీపంలో జాతీయ రహదారిపై బంగ్లా వైపు కాలి నడకన వెళుతున్న ఓ గుర్తు తెలియని బాటసారిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లడంతో అతను అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న మరిపెడ పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి విచారిస్తున్నట్లు తెలిసింది.

# స్వచ్ఛదనం, పచ్చదనం పకడ్బందీగా నిర్వహించాలి

## కమీషనర్, శానిటరీ ఇన్స్పెక్టర్‌పై కలెక్టర్ ఆగ్రహం

## మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల తనిఖీ

**భూపాలపల్లి, ఆగస్టు08, ప్రభాతవార్త**

స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్భందీగా నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బంది, ఉద్యోగులు, పారిశుద్ధ్య నిర్వహణ, స్వచ్ఛ ఆటోల పనితీరు, స్వచ్ఛ ఆటోలకు జీపిఎస్ ఏర్పాటు, ఇంటి పన్ను వసూలు, బకాయిలు, మున్సిపాలిటి నిధులు ఆదాయ వ్యయ తదితర వివరాలను మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం, స్వచ్ఛ ఆటోల నిర్వహణ, స్వీపింగ్ యంత్రం వినియోగం, వాహనాలకు జీపీఎస్ ఏర్పాటులో అలసత్వం వహిస్తున్నారని కమీషనర్ రాజేశ్వర్, శానిటరి ఇన్స్పెక్టర్ నవీన్‌పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఉదయం పట్టణంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని, సిబ్బందికి వార్డుల వారిగా విభజించాలని, స్వీపింగ్ యంత్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఇంటింటి నుండి వ్యర్థాల సేకరణకు వినియోగిస్తున్న వాహనాలకు జీపీఎస్ ద్వారా ట్రాకింగ్ చేసేందుకు తక్షణమే ఏర్పాటు చేయాలని సూచించారు. స్వచ్ఛవాహనాలకు సైతం జీపీఎస్ పక్కాగా చేయాలని ఆదేశించారు. హరితహారం నిధులతో ప్లాంటేషన్, స్వచ్ఛ భారత్ నిధులతో పారిశుద్ధ్య పనులు విస్తృతంగా చేపట్టాలని, పట్టణంలో వర్థ్యాల తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని కమీషనర్‌ను ఆదేశించారు. అనంతరం మున్సిపాలిటి పరిధిలోని హనుమాన్‌నగర్‌లో ఏర్పాటు చేసిన యానిమల్ హర్త్ కాంట్రోల్ యూనిట్‌ను తనిఖీ చేసి కుక్కల నియంత్రణకు జరిపే ఆపరేషన్‌లో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆపరేషన్ తర్వాత కుక్కలను కొన్ని రోజులు సంరక్షణ చేయాల్సి ఉన్నందున బోన్లలో విడివిడిగా ఉంచేందుకు బోన్ల సంఖ్యను పెంచాలన్నారు. కుక్కల వృద్ధి నియంత్రణ కేంద్రంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించి ఖాళీ ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటాలని తెలిపారు. తదుపరి 3వ వార్డు సిఆర్‌నగర్ కాలనీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. కాలనీలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంను కలెక్టర్ సందర్శించి 3వ తరగతి విద్యార్థులతో కొద్ది సేపు మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాఠాలు చదివించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, మెరుగైన విద్య అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్, పశుసంవర్ధక అధికారి గోపాలకృష్ణమూర్తి, టిపిఓ సునిల్, ఇంజనీర్ మానస, మేనేజర్ భాస్కర్, శానిటరీ ఇన్స్పెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.





# స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



**మహబూబాబాద్, ఆగస్టు8, ప్రభాతవార్త**

భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించడానికి సంబందిత విభాగాల సిబ్బంది సమన్వయంతో కలసి పనిచేయాలని ఆదేశించారు. వేడుకలకు వచ్చే స్వాతంత్ర్య సమరయోధులు, సీనియర్ సిటిజన్స్, మీడియా ప్రతినిధులు, అతిథుల కోసం ప్రొటోకాల్ ప్రకారం ప్రత్యేకంగా సిట్టింగ్ ఏర్పాటు చేయాలన్నారు. వర్షాపాతం నేపథ్యంలో తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. శకటాలు, ఎగ్జిబిషన్స్, స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగుల వివరాలు అందించాలన్నారు. పోలీస్‌సిబ్బంది గ్రౌండ్ పరేడ్‌కు సంబందించి ఏర్పాట్లు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డివో అలివేలు, అధనపు ఎస్పి చెన్నయ్య, జెడ్పి సీఈవో నర్మద, డిఈవో రామారావు, సిపిఓ సుబ్బారావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్, పర్యవేక్షకులు మదన్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు...

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

ర్యాంగింగ్‌కు పాల్పడి విద్యార్థులు బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ర్యాంగింగ్ చేయడం నేరమని, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు సీనియర్, జూనియర్స్ అనే తేడా లేకుండా స్నేహపూర్వకంగా కలిసిమెలిసి విద్యనభ్యసించాలని సూచించారు. ర్యాంగింగ్ లాంటి కేసులో్ ఇరుకుంటే వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్పీ సూచించారు. ర్యాంగింగ్, ఈవ్‌టీజింగ్ చేస్తూ దోషులుగా నిలవద్దని కోరారు. ర్యాంగింగ్‌కు పాల్పడే వారి వివరాలను డయల్ 100కు తెలియజేసి పోలీసు సహాయం పొందాలని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు.



విద్యాసంవత్సరం ప్రారంభమైందని అన్ని విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులు జిల్లా పోలీస్‌లు నిర్వహిస్తున్నారని, యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను గమనించాలని తెలిపారు. ర్యాంగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని సీనియర్లు, జూనియర్‌లు అని కాకుండా సీనియర్లు జూనియర్లకు గైడ్‌లా వ్యవహరిస్తూ, స్నేహితులుగా పెద్దన్న పాత్ర పోషిస్తూ, జూనియర్లకు మార్గదర్శకంగా, విద్యార్థులు ర్యాగింగ్ వంటి మహమ్మారికి దూరంగా ఉండాలని, తమ భవిష్యత్ నిర్మాణం కోసం కళాశాలను వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ఆధ్వర్యంలో త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

## కలెక్టర్ ప్రావీణ్య



**హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:**

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని అనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పనులు పూర్తియిన వాటిని గుర్తించి ఎంబిలో నమోదు చేయించాలని అన్నారు. పూర్తయిన పనులను ఆఫ్ కమిటీ, ప్రధానోపాధ్యాయులచే పనులు పూర్తయినట్లు సర్టిఫై చేయించాలని సూచించారు. ఏమైనా పాఠశాలలో పనులు మిగిలి ఉంటే వాటికి త్వరగా అంచనాలు తయారు చేసి సంబంధిత అధికారులకు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో విద్యాలత, డీఆర్డిఏ పీడీ నాగపద్మజ, డీఈవో అబ్దుల్‌హై, సిపిఓ సత్యనారాయణరెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ బడ్జెట్ కై చేతకాని బిజెపి

## వైఫల్యాలను కప్పిపుచ్చేందుకే బిఆర్ఎస్ విమర్శలు

## ప్రజా పాలనతో నడుస్తున్న ప్రభుత్వం : మంత్రి పొన్న ప్రభాకర్

**భీమదేవరపల్లి, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం బడ్జెట్ తీసుకురాని చేతకాని బిజెపి అని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. గురువారం రోజున ముల్కనూర్ రైతు వేదికలో వ్యవవసాయ అనుబంధ పథకాల అవగాహన సదస్సు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటిన అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు సంబంధించిన వ్యవసాయ సూచనలు సలమాలు అంతర్ పంటలపై అవగాహన గురించి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వ్యవసాయ సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం ఆలోచిస్తుందని ప్రజా పాలన ద్వారానే ప్రభుత్వ నడుస్తుందని అన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకే బిఆర్ఎస్ విమర్శలు చేస్తుందని ఆత్మ విమర్శ చేసుకోఆలని సూచించారు. పార్లమెంట్లో సున్నా సీట్లు ఇచ్చిన కూడా అసహనానికి హద్దు లేకుండా పోతుందని ఆగ్రహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి 8 నెలలోనే 6 గ్యారంటీలు అమలు చేశామని అన్నారు. బిఆర్ఎస్ తప్పులను ప్రజల ముందు పెడతామని ప్రజా సమస్యలు మాట్లాడకుండా జ్ఞానంలేని మాటలు మాట్లాడుతున్నారరని ఎద్దేవా చేశారు. కేసిఆర్ మాటలను తన రూపంలో మాట్లాడే ప్రయత్నం చేయడం మానుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సలహా ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి నిర్మాణాత్మక సలహాలు ఇస్తే స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాము అని అన్నారు. రుణమాఫీ రాని రైతులు వ్యవసాయ అధికారి దగ్గర వివరాలు ఇవ్వాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల అధికారులు రైతులు మహిళలు ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.





# సిపిని కలిసిన నూతన పోలీస్ అధికారులు

**వరంగల్ క్రైమ్, ఆగసునఉట 08, ప్రభాతవార్త :**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రెండు రోజుల క్రితం జరిగిన బదిలీల్లో భాగంగా ధర్మసాగర్, స్టేషన్ ఘన్‌పూర్, పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిని ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, వేణుతో పాటు ఐటీ కోర్ విభాగం ఇన్స్పెక్టర్‌గా భాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌తో పాటు పర్వతగిరి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా విధుల్లో చేరిన ప్రవీణ్‌లు గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్ఛాలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ పట్ల ప్రజలకు గౌరవం పెంచే విధంగా, నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తూ, ప్రజలకు సేవలు అందించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.



## దేవరుప్పులమండల కాంగ్రెస్‌పార్టీ నాయకుల రక్తదానం

*జనగామ టౌన్, ఆగస్టు 8 (ప్రభాతవార్త :*



హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు రెడ్డిరాజుల రమేష్, దావెర అనిల్, పులిగిల్ల వెంకన్న, బీసీసెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేష్, మండల ఎస్టీసెల్ యూత్ అధ్యక్షుడు గుగులోతు నరేందర్, దేశగాని రాజు, జనగామ జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు చిలువేరు అభిగౌడ్ రక్తదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండు, కృష్ణ, ఇనుమల నాగరాజు, యాకస్వామి, భాస్కర్, రామచంద్రు, కొంగరి ఉమేష్; అశోక్‌యాదవ్, వెంకన్న, నాగరాజు, అనిల్, బానోతు వెంకన్న పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకే డబుల్ బెడ్‌రూం ఇండ్లు పంపిణీ

*దేవరుప్పుల, ఆగస్టు 8 (ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలకేంద్రంలోని కొత్తవాడలో గత ప్రభుత్వహయాంలో 20డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించగా దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన కొందరు ఎస్సీలు గత కొద్దిరోజుల నుంచి ఆ ఇండ్లలో నివాసం ఉంటున్నారు. ఈసందర్భంగా గురువారం ఆర్డీవో కొమురయ్య అధికారులతో కలిసి డబుల్‌బెడ్‌రూం ఇండ్లను సందర్శించి ఇండ్లను ఆక్రమించుకున్న వారిని పిలిచి తక్షణమే ఇండ్లను ఖాళీ చేయాలని, ఇంకా పూర్తికాని ఇండ్లను ఖాళీ చేసి వెళ్లాలని, గ్రామసభ నిర్వహించి అసలైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కాగా, నివాసం ఉంటున్న ఎస్సీలు ఇరవై రోజులు తమకు గడువు కావాలని అధికారులను కోరగా అందుకు సానుకూలంగా స్పందించిన అధికారులు వారికి ఈ నెల 28వ తేదీ వరకు గడువు ఇచ్చి అక్కడినుంచి వెళ్లిపోయారు. కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, డీఈ సౌజన్య, తహసిల్దార్ హస్సేన్, సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ సృజన్‌కుమార్, ఆర్ఐ రాజు, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్ పాల్గొన్నారు.

## పచ్చదనం పెంపొందించేందుకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలి

*బచ్చన్నపేట, ఆగస్టు 8 (ప్రభాతవార్త :*

అడవుల సంరక్షణ, పచ్చదనం పెంపొందించేందుకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని సీఐ సాయిరమణ అన్నారు. గురువారం పోలీస్‌కార్యాలయంలో స్వచ్ఛ పచ్చదనంలో భాగంగా పోలీసు అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ప్రతీ ఇంటిలో పొలాల గట్లపై మొక్కలు నాటాలని, కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనం పెంచాలన్నారు. గ్రీనరీలో బచ్చన్నపేట మొదటిస్థానంలో ఉంచేందుకు కృషిచేయాలన్నారు. మానవ జాతికి మొక్కలే ఆధారమని, ప్రతీ ఒక్కరు మొక్కను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సతీష్, పోలీసు సిబ్బంది వింధ్యలక్ష్మీ, శ్రీనివాస్‌రెడ్డి, జమాల్, అనిల్, మాజీసర్పంచ్ గిద్దెల రమేష్, యువనాయకులు అఖిల్, నరేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## జీపీ సిబ్బంది ఒక్కరోజు సమ్మె

*దేవరుప్పుల, ఆగస్టు 8 (ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఒక్కరోజు సమ్మె కార్యక్రమాన్ని సీఐటీయు దేవరుప్పుల మండల అధ్యక్షుడు బస్వ రామచంద్రు ఆధ్వర్యంలో గ్రామాలలో గ్రామపంచాయతీ కార్మికులు, సిబ్బంది సఫాయి పనులను బందేచేసి ధర్నాచేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న పాల్గొని మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది పర్మినెంట్ వేతనాలు పెంపుపై ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేయాలని, పర్మినెంట్ చేసి కనీస వేతనం అమలుచేయాలని, మల్టిపర్పస్ వర్కర్ విధానం రద్దుచేయాలని, పీఆర్సీ పరిధిలోకి తీసుకరావాలని, వేతనాలకు ప్రభుత్వమే ప్రత్యేక గ్రాంట్ కేటాయించాలని, కారోబార్‌లను, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిలుగా నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సీఐటీయు నాయకులు ఎడవెల్లి వెంకట్‌రెడ్డి, గొడిశాల సోమయ్య, బానోతు సైదులు, గగనాని ఉప్పలయ్య, రామ్‌చందర్, దయాకర్, శంకర్, లక్ష్మీ, నాగమణి, రేణుక పాల్గొన్నారు.

## కెనాల్‌కాలువ మట్టిని టిప్పర్‌లతో ప్రైవేట్‌కు

### - పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు

*రఘునాథపల్లి, ఆగస్టు 8 (ప్రభాతవార్త :*



మండలంలోని అశ్వరావుపల్లి గ్రామ శివారులో గల కెనాల్ కాలువ మట్టిని హిటాచిల సహాయంతో టిప్పర్లలో నింపి గత పదిరోజులుగా నిడగొండ శివారులోగల ప్రైవేటు వెంచర్‌కు తరలిస్తున్నా ఇరిగేషన్ అధికారులు వీరిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పొదల నాగరాజు ప్రశ్నించారు. గురువారం మండలంలోని అశ్వరావుపల్లి గ్రామ శివారులోగల కెనాల్ వద్ద గల కాలువ మట్టిని టిప్పర్ల ద్వారా ప్రైవేటు వెంచర్‌కు తరలిస్తుండగా సీపీఎం జిల్లా సభ్యుడు నాగరాజు గ్రామస్తులతో కలిసి అడ్డుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామశివారులోగల కెనాల్ కాలువ మట్టి గుడి లేదా బడికి మాత్రమే అత్యవసరమైతే వాడుకోవాలి తప్ప ప్రైవేట్‌కు తరలించే అధికారం లేదన్నారు. ఐతే గత వారం పదిరోజులుగా టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నా ఇరిగేషన్ అధికారులు అటువైపు కన్నెత్తిచూడకపోవడంపట్ల ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. గ్రామంలో గుండా టిప్పర్‌లో అధిక లోడుతో మట్టిని తరలించడం ద్వారా రోడ్లన్నీ గుంతలుపడి ధ్వంసమవుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. పాడైపోయిన రోడ్లపైన ద్విచక్రవాహనాలు, ఆటోలు వెళ్లాలంటే ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో గ్రామస్తులను ఏకంచేసి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాగుల కొమురయ్య, మంద బిక్షపతి, గొర్ల బుచ్చయ్య, కుర్ర దిలీప్, తురుగొండ నవీన్, రాగుల రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని పరామర్శించిన మాజీసర్పంచ్ రవీందర్

*చిల్పూరు, ఆగస్టు 8 (ప్రభాతవార్త :*



మండలంలోని లింగంపల్లి గ్రామంలో గొడుగు నారాయణ మరణించగా ఈవిషయం తెలుసుకున్న మాజీసర్పంచ్ ఎదునూరి రవీందర్ ఆయన భౌతికకాయం సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.2వేలు ఆర్థికసాయం అందచేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజు, బాలరాజు, రాజు, రజాక్, కొయ్యడ సత్తయ్య, కండ్లకొలు రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి కోడూరు శివకుమార్‌గౌడ్

*బచ్చన్నపేట, ఆగస్టు 8 (ప్రభాతవార్త :*



కొన్నె గ్రామంలో గత నెలరోజుల క్రితం ప్రమాదవశాత్తు చెట్టుమీదినుంచి పడి కాలు విరిగిన కురాము ఉమేష్ కుటుంబాన్ని కోడూరు శివకుమార్ గౌడ్ గురువారం పరామర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి అండగా ఉంటానని భరోసా కల్పించి వైద్యం ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా వెంకటయ్య కుటుంబ సభ్యులు శివకుమార్‌కు ధన్యవాదాలు తెలియచేశారు. కార్యక్రమంలో కొప్పురపు రమేష్‌రెడ్డి, తేలు కిష్టయ్య, చెవిటి రామయ్య పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన పోలీసులు

*దేవరుప్పుల, ఆగస్టు 8 (ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలకేంద్రంలో పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య పాల్గొని సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ సృజన్‌కుమార్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మనం నాటిన మొక్కలు భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగపడుతాయని, ఒకచెట్టు సంవత్సరానికి 25కిలోల కార్బన్‌డై ఆక్సైడ్‌ను పీల్చుకుని వాతావరణంలోని కాలుష్యాన్ని తగ్గిస్తుందన్నారు. ఈ మొక్కలే రేపటి వృక్షాలై భావితరాల వారికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తాయని, నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సదానందం, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, సిబ్బంది యాకూబ్, మసూద్, అశోక్, కుమారస్వామి, భాస్కర్ పాల్గొన్నారు.

## జీపీ కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

*రఘునాథపల్లి, ఆగస్టు 8 (ప్రభాతవార్త :*

గ్రామపంచాయతీల్లో విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ కార్మికులకు రావాల్సిన వేతనాలు, పెండింగ్ బిల్లులను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఉమ్మగోని రాజేష్ అన్నారు. ఈసందర్భంగా మండలపరిషత్ కార్యాలయం ముందు కార్మికులు భైఠాయించి నిరసన తెలిపి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ రమేష్‌కు అందించారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ పంచాయతీ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేసి కనీస వేతనం అందించాలని, కారోబార్, బిల్‌కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. జీఓ 51ను సవరించి మల్టీ పర్పస్‌వర్కర్ విధానాన్ని రద్దుచేయాలని, కార్మికుడు మృతిచెందితే పదిలక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కొయ్యడ బిక్షపతి, ఎండి.యూసుఫ్, బిర్రు యాదలక్ష్మీ, కడారి సుజాత, బానోతు లాల్‌సింగ్, లింగం, తోకల కొంరయ్య, భూక్య నర్సింహా, వివిధ గ్రామ పంచాయతీకార్మికులు పాల్గొన్నారు.



## కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 8, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బారసోసియేషన్స్ ఆధ్వర్యంలో నిన్న జనగామ కోర్టులో జరిగిన సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.మూడు రోజుల క్రితం న్యావాద దంపతులు అమృత రావు కవితలపై జనగామ పోలీసులు చేసిన ఆరాచకంపై తీవ్రంగా స్పందించినారు. జిల్లా జడ్జి గారు వరంగల్ పోలీస్ కమిషనర్ జనగామ డిసిపి ఏసిపి గారలు చేసిన రాజీ ప్రయత్నాలు విఫలమైనాయి. తరచుగా న్యాయవాదులపై దౌర్జన్యాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న పోలీసులు తీరుపై న్యాయవాధులంతా మండిపడ్డారు. దాడికి పాల్పడిన సిఐ ఎస్ఐ పోలీస్ సిబ్బందిపై కేసు నమోదు చేసి వారిని సస్పెండ్ చేసే అంతవరకు ఉద్యమిస్తామని ప్రకటించారు. తక్షణమే న్యాయవాద రక్షణ చట్టాన్ని రూపోందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని న్యాయస్థానాల్లో న్యాయవాదులు నేడు విధులను బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా బారసోసియేషణ్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, జాయింట్ సెక్రటరీ కీరవేణి చిరంజీవి, లేడీ జాయింట్ సెక్రటరీ కవిత, లైబ్రరీ సెక్రటరీ అక్షయ, ట్రెసరర్ సంగెం రవీందర్, ఈసీ మెంబర్స్ వేశాల అనిల్, రత్నం కిరణ్, నీలం ప్రశాంత్ తదితర జయశంకర్ భూపాలపల్లి న్యాయవాదులు పాల్గొని పిడిఎమ్ కోర్టు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ చేశారు.

## ఏజీపీ ఇందారపు శివకుమార్‌కి ఘనంగా సన్మానం

మల్హర్‌రావు, ఆగస్టు 8, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన ఇందారపు శివకుమార్ ఇటీవలే భూపాలపల్లి అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమితులైన సందర్భంగా భూపాలపల్లి న్యాయవాదులు ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ నిజాయతీ నిబద్దత కలిగిన వ్యక్తిగా న్యాయవాద వృత్తిలో ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. చిన్న వయసులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా ఎన్నికవ్వడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం శివకుమార్ మాట్లాడుతూ అందరితో కలుపుగోలుగా ఉంటానని తనపై నమ్మకంగా బాధ్యతను అప్పగించిన ఐటి పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భూపాలపల్లి సీనియర్ న్యాయవాధులు పాల్గొన్నారు.

## తిమ్మంపేటలో పారిశుద్ధ్య పనులు పరిశీలన

దుగ్గొండి, ఆగస్టు 8, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపేట గ్రామంలో పారిశుద్ధ్య పనులను నర్సంపేట డిఎల్‌పివో రాజీవ్‌కుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం వహించవద్దన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది డ్రైనేజి కాల్వలు, పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సీజనల్ వ్యాదులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు చెత్త సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణు ప్రసాద్ పాల్గొన్నారు.



## కాలుష్య నివారణ కోసం మొక్కలు నాటాలి

-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

చిట్యాల, ఆగస్టు 8, ప్రభాతవార్త



కాలుష్య నివారణ కోసం ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రలంఓ పచ్చదనం-స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కలపైనే మానవ మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. ప్రస్తుత సీజన్‌లో జ్వారాలు వచ్చే అవకాశాలు ఎక్కువ ఉంటాయనీ దోమలను నివారించేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ, వ్యాధులు సోకకుండా తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట డిఆర్‌డిఓ నరేష్, అడిషనల్ డిఆర్‌డిఓ వసుమతి, ఎంపీడీవో జయశ్రీ, ఎస్‌బిఎం వెంకటేష్, ఏపీవో ఆలీమ్, ఈసీ, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

## తపాలా సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

చెన్నారావుపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త




తపాలా శాఖ ద్వారా అందించబడే వివిద రకాల స్కీములను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట సబ్ డివిషనల్ పోస్ట్ ఇన్స్పెక్టర్ సుచందర్ కోరారు.చెన్నారావుపేట మండలంలోని ముగ్ధుంపురం గ్రామంలో స్థానిక బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ అధ్యక్షతన నిర్వహించిన డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం యందు మాట్లాడుతూ మహిళలకు,చిన్న పిల్లలకు అన్ని వర్గాల పౌరులకు తపాలా శాఖ ద్వారా అందించబడే పొదుపు పథకాలు భీమా పథకాలు మరియు ఐపిపిబి బ్యాంకింగ్ ద్వారా అందించడమే అన్ని సేవలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ముగ్ధుంపురం స్కూల్ హెడ్మాస్టర్ గ్రామపంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.అందులో భాగంగా గ్రామ సెక్రెటరీ మాట్లాడుతూ పోస్టల్ పథకాలు గ్రామ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మెయిల్ ఓవర్సీయల్ చెన్నరావుపేట పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో వైద్య శిబిరాలు

చెన్నారావుపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.స్వచ్ఛధనం పచ్ఛధనం కార్యక్రమంలో భాగంగా చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కోనాపురం పాపయ్యపేట గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి రోగులను పరీక్షించారు.వైద్యాధికారిని డాక్టర్ సరోజ ఆధ్వర్యంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల్ స్పెషల్ ఆఫీసర్ బాలాజీ, ఎంపీడివో శ్రీవాణి, ఎంపీవో శ్రీధర్ రాజు, విలేజ్ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి, మెడికల్ స్టాఫ్, అంగన్వాడీ టీచర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గురుకులంలో మొక్కలు నాటే కార్యక్రమం

చెన్నారావుపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త




చెన్నారావుపేట కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.స్వచ్ఛధనం పచ్ఛధనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటేందుకు స్పెషల్ ఆఫీసర్ బాలాజీ తహసీల్ధార్ ఫణి కుమార్ ఎస్సై గూడా అరుణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలను గురుకులాల్లో పచ్చని చెట్లతో అహల్లాదకర వాతావరణం ఉండాలన్నారు.నాటిన మొక్కలను కాపాడుకుంటేనే దానికి సార్ధకత ఉంటుందన్నారు.విద్యార్థులు సైతం తమ ఇళ్ల వద్ద మొక్కలు నాటుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గురుకుల స్పెషల్ ఆఫీసర్ రజిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మానవ మనుగడ కోసం మొక్కలను పెంచాలి

దుగ్గొండి, ఆగస్టు 8, ప్రభాతవార్త



మానవ మనుగడ కోసం మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఎంపిడివో డా.అరుందతి అన్నారు. మండలంలోని పీజీతండా, మందపల్లి, నాచినపల్లి గ్రామాల్లో గురువారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం గ్రామ ప్రధాన రహదారుల గుండా ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలను బాగా నాటితే వర్షాలు బాగా కురిసి చెరువులు సమృద్ధిగా నిండి పంటలు బాగా పండుతాయన్నారు. అనంతరం మందపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పీజీతండా గ్రామంలో ప్రజలను మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డా.వనమాల, ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు ఆనంద్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, ఈసీ రాజు, టీఏలు సమ్మయ్య, భద్రునాయక్, రాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు జయరాణి, ఆశా కార్యకర్త రజిత తదితరులు పాల్గొన్నారు.

## సమాజ వికాసానికి పరిశోధనలే గీటురాయి

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 8 ప్రభాతవార్త :



కేయూలోని ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం పరిశోధక విద్యార్థుల ప్రయోజనార్థం విభాగం అధిపతి ప్రొ.పెదమళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పీహెచ్‌డీ విద్యార్థులకు ఐదురోజుల గెస్ట్‌లెక్చర్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా గురువారం ప్రభుత్వ పాలన రిటైర్డ్ ప్రొఫెసర్ గంగిడి శ్రీనివాసరెడ్డి అమెరికా నుంచి ఆన్‌లైన్‌లో హాజరై పరిశోధన పద్ధతి ప్రక్రియ అనే అంశంపై మాట్లాడుతూ పరిశోధక విద్యార్థులకు పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు డేటా సేకరణలో పరిశోధన పద్ధతులు అనే అంశంపై మాట్లాడుతూ పరిశోధకులు పరిశోధన అంశంపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, పరిశోధకులు క్షేత్రస్థాయిలో పరిశోధన అంశానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని నిబద్దతతోసేకరించాలని సమాచార సేకరణలో వాస్తవికతను ప్రపంచానికి తెలియచేయాలని సూచించారు.కార్యక్రమంలో ప్రభుత్వ పాలన సీనియర్ ప్రొ.చైర్మన్ బోర్డు ఆఫ్ స్టడీస్ ప్రొ.తోపుచర్ల యాదగిరిరావు, విభాగం అధ్యాపకులు, డా.చీకటి శ్రీను, డా.బుర్రి ఉమాశంకర్, డా.మోహన్, డా.బండి శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.